305 695

ఆంధ్ర పత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
నెలకు	11-10	11-85
మూడు నెలలకు	33-30	35-55
ఆరు నెలలకు	66-60	71-10
సంవత్సరానికి	133-21	142-20

HYDERABAD EDITION

హైదరాబాదు
మంగళవారం
28-10-1980

THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 250
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు ఎడిషన్
సంపుటం 67
సంచిక : 205
పుటలు 6
వెల: 35 పైసలు

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

	ఏజెంటుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
మూడు నెలలకు	13-00	13-65
ఆరు నెలలకు	26-00	27-30
సంవత్సరానికి	52-00	54-60

ప్రభుత్వాలనుకూలద్రోయటానికి కుట్రలు: శ్రీమతిగాంధీ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 27:
భారతదేశపు ఇరుగు పొరుగు ప్రాంతంలో అంతటికీ ఏర్పడిన కొన్ని సమాదాలు, ప్రభుత్వాలను కూలదోసే ప్రయత్నాల గురించి ప్రధాని శ్రీమతి గాంధీ హెచ్చరించారు.
వర్తమాన ప్రపంచం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నది. సామరస్య వాతావరణం నెలకొనడం అవసరమని, విబంధ దేశాల మంత్రుల స్థాయి సమావేశం ఇందుకు కృషి చేయాలని ఆమె కోరారు.
ఇటీవల ఢిల్లీలో జరిగిన అలీనదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం ఇందుకు కృషి చేయాలని ఆమె కోరారు.
ప్రపంచంలో ప్రస్తుత ఉద్రిక్తతకు శ్రీమతి గాంధి మూడు ప్రధాన కారణాలు పేర్కొన్నారు. మొదటిది సైనికపరమైనదని, రెండవది వివిధ దేశాల మధ్య ఆయా దేశాలలో ప్రజలమధ్య అసమానతల పెరుగుదల అనీ, మూడవ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థాపనలో జాప్యం మూడవ కారణమని ఆమె వివరించారు.
ఉత్పత్తికి—విమియానికి మధ్య ఒక తుల్యస్థితి వుండేందుకు సత్వరం సంయుక్తంగా కృషి చేయవలసివున్నదని, పారిశ్రామిక పరిరక్షణకు, పునర్వినియోగ సాధ్యకాని వనరుల రక్షణకు ప్రయత్నం జరగాలని శ్రీమతి గాంధి నొక్కి చెప్పారు.
ఆఫ్రికా సమైక్యత సంస్థ, కామన్‌వెల్త్ విబంధ ఉద్యమాలకు సర్ రామ్ గులామ్ సేవలకు ఆమె ప్రశంసించారు.
మారిషస్ ప్రజలకు శ్రీమతి గాంధి నమస్కరించారు. ఈ విధానాన్ని వారు వాంఛించడం లేదు—అని మారిషస్ ప్రధాని సర్ సివ్‌సాగర్ రామ్‌గులామ్ గౌరవార్థం ఇచ్చిన విందులో శ్రీమతి గాంధి చెప్పారు.
ఇతర దేశాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోరాదనే సూత్రానికి, బల ప్రయోగానికి దిగరాదనే సిద్ధాంతానికి అన్ని దేశాలూ తిరిగి కట్టుబడాలని ఆమె కోరారు.
భారతదేశానికి గొప్ప భవిష్యత్తు వున్నదని, అంతర్జాతీయ శాంతి, భద్రతల స్థాపనలో భారతదేశం ప్రముఖమైనదని శ్రీ సర్ రామ్ గులామ్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు.
కేవలం సాంస్కృతిక, భాషా, మత సంబంధాలవల్లనే గాక, ప్రపంచ శాంతి విషయంలో సమష్టి ఆదర్శంవల్ల కూడా భారత్ మారిషస్ దృఢమైన ఐక్యత ఏర్పడి వున్నదని ఆయన చెప్పారు.
సుస్థిరంగావున్న ప్రభుత్వాలను సడగొట్టే ప్రయత్నాలు, సంఘర్షణలకు దారితీయవచ్చునని భారత ప్రధాని తమ ప్రసంగంలో హెచ్చరించారు. ఈ విబంధ ఉద్యమం పట్ల ఎంతో గౌరవభావ మున్నదని సర్ రామ్ గులామ్ అన్నారు. ఆర్థికాభివృద్ధి కృషిలో భారతదేశంనుంచి తమ దేశం ఎంతో నేర్చుకున్నదని కూడా ఆయన చెప్పారు.

త్రిపాఠి రాజీనామా చేయనటేనా?

త్రివేంద్రం, అక్టోబరు 27:
కేంద్ర మంత్రి పదవికి తన రాజీనామా గురించి బహిరంగంగా చర్చించడానికి రైల్వేమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ నేడు కూడా తిరస్కరించారు. అయితే ఆయన పదవిలో కొనసాగవచ్చుననే సూచన మాత్రం విలేకరులు రాబట గలిగారు.
రాజీనామా గురించి విలేకరులు నేడు ఇక్కడ పదేపదే ప్రశ్నించారు. విస్పష్టవిలైనే నేడు కూడా తాను చెప్పేదేమీలేదని ఆయన సమాధానమిచ్చారు.
అయితే రైల్వే విషయంలో కేరళ రాష్ట్ర డిమాండ్లు తీర్చడానికి సంబంధించి శ్రీ త్రిపాఠీ అనేక హామీలు ఇచ్చారు. తాను ఢిల్లీ వెళ్ళిన తర్వాత తప్పకుండా పరిశీలిస్తామని ఒక ప్రతిపాదనకు సంబంధించి ఆయన వాగ్దానం చేశారు.
ఈ సమయంలో ఒక విలేకరి చటుక్కున అందుకుని, అంటే మీరు రాజీనామా చేయడం లేదనే కదా అని వ్యాఖ్యానించారు. తాను 30 ఏళ్ళ పార్లమెంటరీ వృత్తిలో వున్నానని, ఇలాంటి ట్రిక్కులకు లొంగనని శ్రీ త్రిపాఠి సమాధాన మిచ్చారు. అయితే తాను ఇప్పుడు పార్లమెంటేరియనిగా వుండి వుంటే సమాచారం రాబట డానికి ఇలాంటి ట్రిక్కులనే ఉపయోగించి వుండేవాడినని ఆయన అన్నారు.



దేశంలో ప్రథమం; ప్రపంచంలో ద్వితీయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 27:
హైదరాబాదులోని పురావస్తు ప్రదర్శనశాల 2 లక్షల పైగా నాణెములతో దేశంలో అతిపెద్ద ప్రదర్శనశాలగా రూపొందింది.
రాష్ట్ర పురావస్తుశాఖ కమిషనర్ శ్రీ పి. సీతాపతి ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాటాడుతూ, ఇంతటినాణెం సంపదగల మ్యూజియం భారతదేశంలో మరెక్కడా లేదని తెలిపారు. ప్రపంచంలో గల అతిపెద్ద నాణెసంపదగల మ్యూజియంలలో ఈ మ్యూజియం ద్వితీయస్థానాన్ని ఆక్రమిస్తుందని ఆయన అన్నారు.
కొన్ని కోట్ల రూపాయల విలువ చేసే ప్రాచీన నాణెములన్నిటినీ ఒకే చోట ప్రదర్శించడానికి ఈ మ్యూజియంలో నాణెముల గ్యాలరీని త్వరలో ప్రారంభించబోతున్నామని శ్రీ సీతాపతి తెలియ జేశారు.
పబ్లిక్ గార్డెన్స్‌లోని పురావస్తు ప్రదర్శనశాలలోనే ఈ నాణాలగాలరీ ఏర్పాటు చేస్తున్నారు. ఈ పురావస్తు ప్రదర్శనశాలను ఏడవ నిజాం శ్రీ మహబూబ్ అలీఖాన్ నిర్మించారు. నిజాం కుమార్తెకు బొమ్మల కొలువుగా ఈ ప్రదర్శనశాల ఏర్పాటు చేశారు. తన సంస్థానంలో త్రవ్వకాలలో లభించిన శిల్ప కళాఖండాలతో తన కుమార్తె ఆడుకోవాలని నిజాం ఉద్దేశం.
తెల్లగా రాజఠీవితో ధగధగలాడే ఈ భవనాన్ని ఇటీవలే విస్తరించారు. కొత్త కట్టడం వల్ల భవనం సహజత్వం దెబ్బ తినకుండా జాగ్రత్త తీసుకున్నారు.

పోలీసు కాల్పులో ఒకని మృతి

పూనె, అక్టోబరు 27:
అహ్మద్‌నగర్ జిల్లా శ్రీ గోండాలోని చెహాసా సహకార సక్కెర నిల్వవద్ద టన్ను కెరకు రు. 300 చెల్లించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న రైతులు అదుపు తప్పి ప్రవర్తించటంతో వారిని చెదరగొట్టటానికి పోలీసులు కాల్పులు జరిపారు. ఒక వ్యక్తి మరణించాడు.

అస్సాం బంద్: పౌర జీవనం స్తంభన

గౌహతి, అక్టోబరు 27:
ఈశాన్య రాష్ట్రాలు నాలుగు గంటల అస్సాం బంద్ ఈ ఉదయం 6 గంటలకు ప్రారంభం కావడంతో రాష్ట్రంలో జన జీవితం స్తంభించిపోయింది.
గౌహతిలో నేడు సుమారు ఎనిమిదిన్నర గంటల్లో రెండు సంఘటనలు జరిగాయి. పోనారీ ప్రాంతంలోని పెట్రోలు బంకు వద్ద ట్రాఫిక్‌కు అవరోధం కల్పించడానికిగాను అడ్డంకులను పెట్టారు. ఇక్కడి వారు రాళ్ళు రువ్వుతున్నందున, వారిని పోలీసులు తరిమి కొట్టారు. సుమారు డజను మంది పికెటర్లను అరెస్టు చేశారు.
తన కార్యాలయానికి కొంతమంది పోలీసు సిబ్బందితో ఒక మినీ బస్సులో వెడుతున్న ఒక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు ఆపి, ఒక గుంపు ఆయనను కొట్టినట్లు తెలిసింది అదనపు పోలీసులు వచ్చి వారిని చెదరగొట్టారు.
ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థ బస్సులు, ప్రయివేటు బస్సులు రోడ్లపై మీద కనిపించలేదు. అస్సాం ప్రాంతంలో రైళ్ళను ఈశాన్య సరిహద్దు రైల్వే రద్దు చేయడమో, పాక్షికంగా నిలిపి వేయడమో చేసింది.
ఫలితంగా ఎర్రచు విఫలం కావడంతో విదేశీయుల సమస్యపై ఆందోళనను తిరిగి తీవ్రం చేయడంలో బాగంగా అఖిలఅస్సాం విద్యార్థి యూనియన్, అఖిల అస్సాం గణ సంగ్రామ పరిషత్ రు. బంద్‌కు సమష్టిగా పిలుపునిచ్చాయి.
ఈ బంద్, రేపటి నుంచి ఎల్. ఎన్. పి. ఎల్ దేశాలకు ఆటంకాలు కల్పించడం లాంటి కార్యక్రమాలన్నీ విదేశీయుల సమస్యను రాజ్యాంగ నిబంధనలు, చట్టాలకు లోబడి పరిష్కరించమని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఉద్దేశించినవేనని ఆందోళన నాయకులు ప్రకటించారు.
దిస్‌పూర్‌లో 17 మంది స్త్రీలతో సహా 30 మందికి పైగా సక్కెర్లను అరెస్టు చేశారు. వీరు ఉద్యోగులను ఆఫీసుకు పోకుండా చూచేందుకు ఆప్రాంతంలోని నిషేధాజ్ఞను వుల్లంఘించి వీరు పికెటింగ్ జరిపారు.
కలకత్తా, ఇంఫాల్‌లకు విమానంలో వెళ్లవలసిన ప్రయాణికులను నేటి ఉదయం పోలీసు రక్షణతో విమానాశ్రయానికి తీసుకువెళ్ళారు.
గౌహతి పట్టణంలోని అంగళ్ళు, వాణిజ్య సంస్థలు, హోటళ్ళు, అన్నీ మూసివేశారు. బజార్లు, మార్కెట్లు నిర్మానుష్యంగా కనిపించాయి.
మంచినీరు, పాల సరఫరా, విద్యుత్ సంస్థలు, మెడికల్, వెటర్నరీ సర్వీసులను, అగ్నిమాపక, టెలిగ్రాఫ్, టెలిఫోను సర్వీసులను, తేయాకు తోటలు, వార్తాపత్రికలు, వార్తాసంస్థలు, అఖిలభారత బి. ఇ. టి. పరీక్షలను బందు నుండి మినహాయించారు.
సాయుధ పోలీసు దళాలు శాంతిభద్రతలను కాపాడేందుకు సిద్ధంగా గస్తీ తిరుగుతున్నారు.
అయితే ఎక్కువగా అల్పసంఖ్యాకవర్గాల వారున్న నౌగాంగ్ జిల్లాలోని ధింగ్, రూపాహి, ఆరియా, సమగురి ప్రాంతాలు బంద్ పాటించలేదు.
కచార్, ఉత్తర కచార్ జిల్లాలు కూడా బంద్ పిలుపును పెడచెవిని పెట్టాయి. లాంగ్‌లాంగ్ జిల్లా కార్బిలో మాత్రము బంద్ పాక్షికంగా జరిగింది.
అస్సాంలోని వారు ప్రాంతాలలో విద్యార్థుల తరగతులను బహిష్కరించారు. కేంద్రప్రభుత్వ ఉద్యోగులు, బాంకుల ఉద్యోగులు పనిలోకి వెళ్లలేదు. దిస్‌పూర్‌లోని రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంలో ఉద్యోగుల హాజరు పల్చగానే వుంది. ఉన్నతాధికారులు మాత్రము ఆఫీసుకు వచ్చారు. ఆఫీసుకు రాకపోతే జీతం కోస్తామని బెదిరించినప్పటికీ 40 మంది 4వ గ్రేడు ఉద్యోగులు మాత్రము డ్యూటీకి వచ్చారు.
ఈశాన్య సరిహద్దు రైల్వే ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులంతా గైర్‌హాజరయ్యారని రైల్వేవర్గాల వారు చెప్పారు.

2 రిఫైనరీల మూసివేత

గౌహతిలో ప్రభుత్వఆధ్వర్యంలోని చమురు శుద్ధి కర్మాగారమును, డిగ్బోయ్‌లోని అస్సాం ఆయిల్ కంపెనీవారి శుద్ధి కర్మాగారమును నేడు మూసివేశారు.
ఈ రెండు శుద్ధి కర్మాగారాల సాంకేతిక, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది పనిలోకిరాకపోవడమే యిందుకు కారణమని అధికారవర్గాలవారు చెప్పారు.
ఒ. ఎన్. జి. సి., ఆయిల్ ఇండియావారు నేడు డ్రిల్లింగ్ పనికాని, చమురు అన్వేషణ పనికాని జరుపలేదు. సిబ్బంది డ్యూటికి గైరు హాజరయ్యారు.

కళాపోషణ

"చీరలు కూడా అద్దెకు ఇస్తే బాగుండును. పండగలకు పబ్బాలకు కొనకుండా కట్టుకుని ఇచ్చివేయొచ్చు!"

రెండవ జాబితా మంత్రులలో పాతవారికి కూడా స్థానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 27:
రాష్ట్ర మంత్రివర్గం రెండవ జాబితా మంత్రులలో పాతవారు, కొత్తవారు కూడా ఉంటారని ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య తెలియజేశారు.
ఢిల్లీ నుండి ఇక్కడకు తిరిగివచ్చిన తరువాత శ్రీ అంజయ్య సోమవారంనాడు సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ, కొత్త మంత్రుల నియామకం నవంబరులో అవుతుందన్నారు. మంత్రివర్గ విస్తరణతో మంత్రుల శాఖలలో మార్పులు చేస్తామని ఆయన చెప్పారు.
మంత్రివర్గంలో బలహీన, వెనుకబడిన వర్గాలకు స్థానం కల్పించాలి కదా అని ముఖ్యమంత్రి అన్నారు.
మంత్రివర్గం రెండవ దశ ఆలస్యమైందిగనుక మరొక విడత మంత్రివర్గ విస్తరణ ఉండదా అని ఒక ప్రతినిధి అడగ్గా, ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడు మంత్రివర్గం విస్తరణ చేస్తూనే ఉంటామని ఆయన అన్నారు.
మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ నాయకులతో చర్చలు అయిపోయాయనీ, ఈ విషయమై తాము తిరిగి ఢిల్లీ వెళ్ళవలసిన అవసరం లేదనుకుంటున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అయితే అధిష్ఠాన వర్గం రమ్మంటే తిరిగి ఢిల్లీ వెడతామన్నారు.
ప్రస్తుతం కేటాయించిన శాఖలు తిరిగి మారుతాయనే ఉద్దేశంతో కొందరు మంత్రులు తమ శాఖ పట్ల ఆసక్తి కనబరచడం లేదని, ఒక విలేకరి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు

(8 వ పేజీ చూడుడు)

సౌరాష్ట్ర మెయిల్ ప్రమాదంలో 9మందిమృతి: 26గురికిగాయాలు

బరోడా, అక్టోబరు 27:
సౌరాష్ట్ర మెయిలు రైలుమార్గంపై పట్టాలు తప్పి పడివున్న గూడ్సుపెట్టెలను ఢీకొనగా సోమవారం తెల్లవుడియలో 9 మంది ప్రయాణీకులు మరణించారు. 26 మంది గాయపడ్డారు.
ఇక్కడకు 25 కిలో మీటర్ల దూరాన వయగామ్, కాశీపురా స్టేషన్లమధ్య ఈ సమాదాన సంభవించింది.
మరణించిన వారిలో సౌరాష్ట్ర మెయిలు డ్రయివరు, ఫైర్‌మన్ కూడా ఉన్నట్లు రైల్వే అధికారులనుంచి అందిన తొలివార్తలు తెలియచేస్తున్నాయి. ముగ్గురు స్త్రీలతోసహా గాయపడిన 26 మందిని ఇక్కడి జనరల్ ఆసుపత్రిలో చేర్చారు. వారిలో 9 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది.
తెల్లవారగట్ల తాము అక్కడికి వెళ్లేప్పుడు 5 మెయిలు బోగీలు తల క్రిందులుగా పడి ఉండటాన్ని తాము చూచామని రైల్వే వైద్యాధికారి డా. ఎన్.కె. శుక్లా పి.టి.ఐ. కి తెలియచేశారు.
మిగిలిన రైలు ప్రయాణీకులను, గాయపడ్డవారిని వేరే రైలును పంపి అక్కడికి తీసుకువచ్చారు. జరిగిన ప్రమాదాన్ని బట్టి చూస్తే చనిపోయిన, గాయపడిన వారిసంఖ్య చాలా తక్కువేనని, ఇంకా మృతదేహాలుగాని, గాయపడ్డవారుగాని ఇంకెవరైనా ఉన్నారేమో వెదకులాట కొనసాగుతోందని డా. శుక్లా చెప్పారు.
రాత్రి 2.10కి తమకు సమాచారం అందగానే ఒక ఆంబులెన్సుతో తాము అక్కడికి హుటాహుటిన వెళ్లామని డా. శుక్లా చెప్పారు. అయితే దారిలో జాతీయ రహదారిపై వేరే ప్రమాదం జరగడంవల్ల రోడ్డు మీద రాకపోకలకు 2 గంటల సేపు అంతరాయం కలిగిందని, కనుక తెల్లవారగట్ల 4 గంటలకు గాని ప్రమాదం జరిగిన చోటికి తాము చేరలేకపోయామని ఆయన అన్నారు
మెయిలు ప్రమాదం జరగడానికి కొంచెం ముందుగానే గూడ్సు పట్టాలు తప్పి నాలుగు గూడ్సు వాగన్లు రైలుమార్గం మీద పడి బళ్ళ రాకపోకలకు ఆటంకం కలిగిందని డా. శుక్లా చెప్పారు. బరోడ వస్తున్న గూడ్సు పట్టాలు తప్పగానే కొందరు రైల్వే పనివారు డిటోనేటర్లను ప్రేల్చి బొంబాయి వెడుతున్న సౌరాష్ట్ర మెయిలును ఆపడానికి యత్నించినట్లు ప్రమాద స్థలం వద్ద తాము తెలుసుకున్నామని చెప్పారు.
బోగీలు నేలపై రైలు పడడానికి యిత్నింపినా అవి పట్టాలు తప్పి పడిపోయిన గూడ్సు వాగన్లలోకి దూసుకుపోయిందన్నారు.

ఆర్థికరంగంలో ఇం. కాం. వైఫల్యం: బి. జె. పి. జాతీయ కార్యవర్గం తీవ్ర విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు27:
దేశ ఆర్థిక పరిస్థితి చాలా ప్రమాదస్థితిని చేరుకున్నదని, ద్రవ్యోల్బణం త్వరలో 30 శాతం చేరనున్నదని మూడు రోజులపాటు జరిగిన భారతీయ జనతాపార్టీ కార్యవర్గ సమావేశం ఆమోదించిన ఆర్థిక స్థితి గురించిన తీర్మానంలో పేర్కొన్నది. కార్యవర్గ తీర్మానాలను పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమురళీ మనోహర్ జోషి విలేకరులు సమావేశంలో విడుదల చేశారు.
నల్లధనం రు. 2000 కోట్లు పెరిగిందని, ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థతో ఇది పోటీ జరిగింది తెలుస్తుందని తెలియచేసింది.
శ్రీమతి గాంధి 9 నెలల పాలనలో జనతా పాలనలోని ఇదే కాలంలో పోలిస్తే, విద్యుదుత్పత్తి 20 శాతం పడిపోయిందనీ, రైల్వే సరుకుల రవాణా 3.5 మిలియన్ టన్నులు తగ్గిందని, ఉక్కు ఉత్పత్తి 10 లక్షలటన్నులు, సిమెంటు ఉత్పత్తి 13 లక్షల టన్నులు తగ్గిందని వివరించింది. ధర్మల్ విద్యుత్ కేంద్రాలలో 50 శాతం నూతనపడే స్థితిలో ఉన్నాయని తెలియచేసింది. అందువల్ల సిమెంటు, ఉక్కును ప్రభుత్వం పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోబోతోందని పేర్కొన్నది.
విదేశీ మారకం నిల్వలు బాగా తగ్గిపోయాయని, నూనె, కాగితం, సిమెంటు,ఎరువులు, కాస్టిక్‌సోడా, సోడా యాష్‌లాంటివి దేశంలో తయారు చేయగలిగి కూడా దిగుమతి చేసుకునే దుస్థితి దాపురించిందని విమర్శించింది.
ప్రభుత్వ యంత్రాంగం అసమర్థతకు చక్కెర సమస్యలో జరిగే అవక తవకలు చూస్తే తెలుసుకోవచ్చునని ఇదంత నిపుణులతో ఉన్నతాధికారసంఘంచే దర్యాప్తు చేయించాలని కోరింది. మే 6 న లండన్‌లో 2 లక్షల టన్నుల చక్కెరకాని, 9 వ తేదీన చక్కెర ఎగుమతి చేయవచ్చునన్నదల చిత్రంగా ఉందన్నది.

(2 వ పేజీ చూడుడు)

జాంబియాపై ద. ఆఫ్రికా మద్దతుతో కుట్ర

లుసాకా, అక్టోబరు 27:
తమ ప్రభుత్వాన్ని కూలదోయడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వ సహాయంతో ఒక సాయుధ ముఠా జరిపిన ఒక కుట్రను విఫలం చేసినట్లు జాంబియా అధ్యక్షుడు శ్రీ కెన్నెత్ కౌండా ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.
ఈ నెల 16 వ తేదీరాత్రి ప్రభుత్వం కూలదోయడానికి ప్రయత్నం జరగబోతున్నట్లు గూడచారులవల్ల తమకు ముందుగానే సమాచారం అందిందని, ఇందువల్ల 24 గంటలకు ముందే కుట్రదారులపై ఎదురు దెబ్బకు ఉత్తర్వు చేశామని శ్రీ కౌండా అన్నారు. దాదాపు 50 మంది కుట్రదారులకు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరు భద్రతా సిబ్బంది చనిపోయారని, 40 మంది కుట్రదారులను పట్టుకున్నారని ఆయన తెలిపారు.
దేశంలో అసమ్మతి వర్గీయుల పక్షాన కుట్రదారులు వ్యవహరిస్తున్నారని, సైనిక బారాకాసులపై దాడి జరిపి, రేడియో కేంద్రం స్వాధీనం చేసుకుని, సైనిక కమాండర్‌ను పట్టుకు పెట్టాలని వారు పథకం వేశారని శ్రీ కౌండా చెప్పారు. భద్రతా సిబ్బందికి చెందిన ముగ్గురు వ్యక్తులకు కుట్రలో ప్రమేయం వున్నదని కూడా ఆయన వెల్లడించారు.
16 వ తేదీరాత్రి కుట్రదారులకు సహాయపడేందుకు జాంబేజినదిలోకి రెండు పడవలను దక్షిణాఫ్రికా అధికారులు సంపారని, దేశంలో అసమ్మతి వర్గీయులకు దక్షిణాఫ్రికా ప్రభుత్వ తోడ్పాటువున్నట్లు కూడా సమాచారం అందిందని శ్రీ కౌండా అన్నారు.

ఆరు నెలలో మరో 350 మార్కెట్ యార్డులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 27:
రాష్ట్రంలో రానున్న ఆరునెలల్లో మరో 350 మార్కెట్ యార్డులను నిర్మించడానికి మార్కెటింగ్ శాఖ సన్నాహాలు చేపట్టిందని తెలిసింది. ఇటీవల నిర్మాణం పూర్తిచేసిన 64 మార్కెట్లతోకలిపి రాష్ట్రంలో మొత్తం 152 మార్కెట్లు వున్నాయని మార్కెటింగ్ అభివృద్ధి కమిషనర్ శ్రీ ఎస్. కె. మురళీధరరావు చెప్పారు.
ఈ మార్కెట్ల కోసం స్థలం సేకరణ, నిర్మాణం ప్రారంభించామని, మరో 150 మార్కెట్ల కోసం స్థలం సేకరిస్తున్నామని ఆయన చెప్పారు. ఇవి కాకుండా మరో 200 మార్కెట్ యార్డుల నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రారంభించారు. ఈ మార్కెట్ల నిర్మాణానికి మార్కెట్ కమిటీల వద్దనున్న రు. 16 కోట్లు కలిపి మొత్తం రు. 20 కోట్లు ఖర్చు పెడుతున్నారు. మార్కెట్ యార్డుల నిర్మాణానికి రు. 6 కోట్లు రుణం ఇవ్వడానికి బ్యాంకులు అంగీకరించాయని శ్రీ మురళీధర్‌రావు సోమవారం ఇక్కడ విలేకరులకు తెలిపారు.
గుంటూరు మార్కెట్ యార్డును రు. 2 కోట్లు ఖర్చుచేసి నిర్మిస్తున్నామనీ, ఇందులో 200 దుకాణాలు వుంటాయని ఆయన చెప్పారు. మరో రు. 160 లక్షలతో పాగాకు ఒంగోలు, పర్చి, పాదిరి, ప్రొద్దుటూరు మొదలగు పాగాకు మార్కెట్లలో పాగాకు నిల్వ కోసం ప్రత్యేక గిడ్డంగులు కట్టిస్తామని ఆయన అన్నారు.
మార్కెట్లలో పత్తి, పాగాకు, జనుము నాణ్యత గ్రేడింగ్ నిర్ణయించడానికి రు. 30 లక్షల సత్వకర రూపొందించారని ఆయన చెప్పారు. మార్కెట్ యార్డులలో ధాన్యాల నిల్వకోసం ఆరునెలల్లో ఒక లక్ష 25 వేల టన్నుల నుంచి ఐదు లక్షల టన్నులకు పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి 25 కిలోమీటర్లకు ఒక మార్కెట్ యార్డు ఏర్పాటు తమ లక్ష్యమని ఆయన చెప్పారు.
మార్కెట్లు ప్రభుత్వం ప్రకటించిన కనీస ధర వలకని నిర్ణీత ఉత్పత్తులను కనీస ధరపై కొనుగోలు చేయడానికి ఒక సంస్థను ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నామని ఆయన అన్నారు.
రైతులకు కలిగే నష్టాలు, క్రమం సంహారకాలు సహక ధరలకు మార్కెట్ కమిటీలు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వివరించారు. రైతులు సరుకు నిల్వచేసుకొని, ఏటా రు. 2 లక్షల ఆదాయం వున్న మార్కెట్ కమిటీలు రు. 10 వేలకు మించకుండ స్వల్ప నష్టానికి సరుకు నిలవలో 75 శాతం రుణంగా ఇచ్చే సదుపాయం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు.

మిలులు ఆడే బియ్యంలో 50 శాతం లెవీ సేకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 27:
వచ్చే ఖరీఫ్ తరువాతనికి మిల్లులు ఆడించిన బియ్యంలో 50 శాతం లెవీగా నవంబర్ 1 నుండి సమాలు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సలహాఇచ్చింది.
మామూలు రకం బియ్యానికి లెవీ సేకరణ ధరగా క్వింటాల్‌కు రు. 165.50 ను నిర్ణయించినట్లు పౌర సరఫరాల, కార్మిక శాఖల మంత్రి శ్రీ కె. వెంకటస్వామి సోమవారం ఇక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.
గతంలో మాదిరిగ జిల్లాల వారీగా లెవీ సేకరణ లక్ష్యాలు నిర్ణయిస్తారు. ప్రతి మిల్లు యజమాని తాను ఆ నెలలో ఆడించిన బియ్యంలో సగం ప్రభుత్వానికి అప్పచెప్పవలసి వుంటుందని, త్వరలో ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేస్తామని ఆయన చెప్పారు.
ఖరీఫ్ కాలంలో భారత ఆహార సంస్థ నాలుగున్నర లక్షల టన్నులు, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఒకటిన్నర లక్షల టన్నుల బియ్యం సేకరిస్తాయి. అన్ని రకాల బియ్యాన్ని ఈ సంస్థలు సేకరిస్తాయి. ప్రమాణాల మేరకు గల ఫైన్ రకం ధాన్యాన్ని గూడా సేకరించవలసి ఉంది. అయితే ధాన్యంకొరత ఉన్న జిల్లాలు, అనామష్టికి గురయ్యేజిల్లాలు ఈ లెవీ ఉత్తర్వునుండి మినహాయింపబడతాయని మంత్రి వివరించారు.
ముద్దరు ధర సేకరణ కింద భారత ఆహార సంస్థ రాష్ట్రం 250 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుచేస్తుంది. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ దీనికోసం 50 కొనుగోలు కేంద్రాలు తెరుస్తుంది.
అయితే, ఈ ధాన్యాన్ని బియ్యంగా మార్చి కేంద్ర నిల్వలకు, చిల్లర దుకాణాలకు, డిపోలకు పంపిణీ చేస్తారు.
1980—81 లో ఖరీఫ్, రబీ కాలాలకు కలిపి 1 స్వర లక్షల టన్నుల బియ్యం రాష్ట్రం నుండి ఎగుమతి చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిందని ఆయన చెప్పారు. ఇందులో మూడింట ఒక వంతు ముడి చమురుకు బదులుగా రష్యాకు ఎగుమతి చేస్తారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 27:
ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ఈనెల 29వ తేదీన తమ నివాసాన్ని గ్రీన్‌లాండ్స్‌కు మార్చవచ్చు.

ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య శనివారం ఆంధ్రప్రదేశ్ క్రీడాశాఖ ఉద్యోగుల సంఘ సమావేశంలో ప్రసంగించారు. ఈ చిత్రంలో ఆర్థికమంత్రి శ్రీ రాజారాం, శాసన సభ్యుడు శ్రీ జి. ఈశ్వర్ కూడా వున్నారు.

అస్సాంలో చమురు సప్లయ్ ఆగనివ్వం: ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 27:

రానున్న శీతాకాలంలో అస్సాంలోని పైప్‌లైన్‌లలో ముడిచమురు సరఫరాలు స్తంభించిపోకుండా ప్రభుత్వం చూడవలసి వుంటుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు స్పష్టం చేశారు.

చమురు సరఫరాల దిగ్బంధాన్ని తొలగించేందుకు ప్రభుత్వం బలప్రయోగం చేయవలసిన అవసరం రాదనే ఆశాభావాన్ని చూడవలసి వుంది'' అని ఆమె అన్నారు.

ఈ విషయంలో ఏమి చేయాలో నాకు తోచడంలేదు. ఈ విషయం ఏమి చేయాలనేది చూడవలసి వుంది శ్రీమతి గాంధి విలేఖరులకు చెప్పారు.

అస్సాం ముడిచమురు పైప్‌లైన్‌లో దెబ్బతినడం గురించి ప్రస్తావించగా, అస్సాం ఆందోళన దేశానికి పెద్ద నష్టాన్ని తెచ్చిపెట్టింది. అయితే ముడిచమురు సరఫరాను స్తంభింప చేయడం సరైన పనికాదు. ఇది కొత్త చిక్కులను తెస్తుంది'' అని ఆమె అన్నారు.

ఢిల్లీ విమానాశ్రయంలో ప్రధాని విలేఖరులతో ఇష్టాగోష్ఠి జరిపారు. ''ఇంతవరకు అస్సాం ఆందోళన దేశానికి పెద్ద నష్టాన్ని తెచ్చిపెట్టింది. అయితే ముడిచమురు సరఫరాను స్తంభింప చేయడం సరైన పనికాదు. ఇది కొత్త చిక్కులను తెస్తుంది'' అని ఆమె అన్నారు.

ఇతర ప్రాంతాలతో పోలిస్తే రాష్ట్రంలో నేరాల సంఖ్య తక్కువే

హైదరాబాదు, అక్టోబరు 27:

దేశంలో ఇతర ప్రాంతాలతో పోలిస్తే రాష్ట్రంలో నేరాల సంఖ్య చాలా తక్కువని హోంమంత్రి శ్రీ కే. ప్రభాకరరెడ్డి నేడిక్కడ అన్నారు.

ఈరోజు ఉదయం పోలీసు డైరక్టరు జనరల్ కార్యాలయాన్ని సందర్శించినప్పుడు ఆయన పై విధంగా అన్నారు. ప్రజలపట్ల పోలీసు సిబ్బంది వ్యవహరణ తీరులో మార్పు రావాలని, ప్రజల సహకారాన్ని పొందడానికి తగిన కృషి చేయాలని ఆయన కోరారు. పోలీసులపట్ల ప్రజలలో సదుద్దేశ్యాన్ని పెంపొందించేలానీ, క్లిష్ట పరిస్థితిలో పోలీసు ఉద్యోగులకు సీనియర్ అధికారులు సహకరించాలని ఆయన అన్నారు.

మరికొన్ని పోలీసు స్టేషన్‌లను నెలకొల్పమంటూ రాష్ట్ర ప్రజలు కోరడం ప్రజలకు పోలీసు సర్వీసులపట్ల గల విశ్వాసాన్ని తెలియజేస్తున్నాయని, శాంతి భద్రతలు సంతృప్తికరంగా ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు నేరాలను అదుపు చేయడానికి మత సామరస్యాన్ని పెంపొందింప చేయడానికి స్థిరమైన పోలీసింగ్ అవసరమని ఆయన అన్నారు.

పోలీసు ఉద్యోగులకు గృహవసతులను కల్పించడమేకాక వాటిని సంతం చేసుకునే వీలు మీదా కల్పించే విషయమై పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

విభాగానికి ఏదైనా సహాయం కావాల్సి వస్తే తక్షణం అందజేసే పరిస్థితి కల్పిస్తామని, పోలీసు డైరెక్టరు జనరల్ శ్రీ ఎం. వి. నారాయణరావు ఆధ్వర్యంలో పోలీసు విభాగం అత్యంత శక్తివంతంగా పని చేయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ నారాయణరావు తొలుత హోంమంత్రి కార్యాలయానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రామీణ పోలీసు స్టేషన్‌లను పటిష్టం చేయాలని, అదనంగా పోలీసు స్టేషన్‌లు, కంట్రోలు రూములు ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఉందని, ఇటీవల మంజూరు చేసిన ఎ.పి.ఎస్.పి. బెటాలియన్ పాత నగరంలో ఉందని శ్రీ రావు తెలిపారు.

జఠాశఖపట్టణం ఉక్కు కర్మాగారం అవసరాలను తీర్చడానికి మరో మూడు పాయుధ పోలీసు బలగం కావాల్సి ఉందని విభాగాన్ని ఆధునీకరించడంవల్ల పోలీసులకు, ప్రజలకు మధ్య పటిష్టమైన బంధం ఏర్పడగలదని ఆయన అన్నారు. (పా.న.)

మంత్రివర్గ విస్తరణతో శాఖల మార్పు

(1 వ పేజీ తరువాయి)

లాగా శాఖలు అనేది పెద్ద సమస్య కాదనీ, అంబువ్వటికీ వారికి కేటాయించిన శాఖలను నిర్వహించడం ఉమ్మడి బాధ్యత అనీ,మంత్రివర విస్తరణతోనే శాఖలలో మార్పులు కూడా చేస్తామని శ్రీ అంజయ్య చెప్పారు.

ఆవాస్తవికి గురైన రాయలసీమ జిల్లాలలో తాము నవంబర్ 7, 8, 9 తేదీలలో పర్యటించి, 10వ తేదీ ఉదయానికి రాజధానికి తిరిగివస్తామని చెప్పారు.

పశ్చిమగోదావరి జిల్లాలో ఎనమదుర్రు డ్రెయిన్‌లో ఇటీవల జరిగిన లాంచి ప్రమాదాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, రవాణా శాఖా మంత్రి శ్రీ పరకాల శేషావతారం ఈ విషయమై తమతో ఫోన్‌లో మాటాడారనీ, కలెక్టర్‌తో సంప్రదించి, అవసరమైతే ఆ డ్రెయిన్‌పై వంతెన నిర్మించమని ఆదేశాలు ఇచ్చినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

శ్రీకాకుళం జిల్లా వరద దెబ్బ తిన్న ప్రాంతాలలో నష్టాన్ని మదింపు చేసేందుకు వచ్చిన కేంద్ర పరిశీలక బృందం తన నివేదిక కేంద్ర ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపిందని ఆయన అన్నారు.

అసెంబ్లీ సమావేశాలు ఎప్పుట నుండి జరపాలనే విషయాన్ని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయిస్తామన్నారు.

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ విషయం కాంగ్రెస్ (ఐ) అధిష్టానవర్గంతో చర్చించి, ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య సోమవారం ఉదయం విమానంలో ఢిల్లీ నుంచి నగరానికి తిరిగివచ్చారు. శ్రీ అంజయ్యతోపాటు, మంత్రులు శ్రీయుతులు జి. రాజారాం, జి. వెంకటస్వామి, ఎం. బాగారెడ్డి కూడా అదే విమానంలో నగరానికి తిరిగివచ్చారు. విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కూడా అదే విమానంలో నగరానికి వచ్చారు.

బేగంపేట విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి హోంమంత్రి శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి, ఇతర అధికారులు స్వాగతం చెప్పారు.

విద్యుచ్ఛక్తిలో అంతరాయం

హైదరాబాదు, అక్టోబరు 27

సంజీవరెడ్డి నగర్, వెంగళరావు నగర్, బహదూర్‌ఖాన్ గూడా, శ్రీనివాస కాలనీ ప్రాంతాలలో 28 వ తేదీన మధ్యాహ్నం 2 నుండి సాయం కాలం 5 గంటల వరకు విద్యుచ్ఛక్తి సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుచ్ఛక్తి బోర్డువారు తెలియజేశారు.

సభలు-సమావేశాలు

చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయంలో రాత్రి 7.30 కి కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఆచార్య తిరుమల "పల్లవో" గీతికా సంపుటి ఆవిష్కరణ. ఆవిష్కరణ:— సినీ దర్శకులు శ్రీ దాసరి నారాయణరావు. అధ్యక్షులు శ్రీ ఎం. వి. నారాయణరావు. ప్రచురణ విభాగ ప్రారంభం సినీనటులు శ్రీ మురళీమోహన్, కృతిస్వీకర్త శ్రీ [illegible] బలరాం.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు :— ప్రేమతరంగాలు—కిషోర్ సినిమా, చిత్రాలి, సత్యం70, కమల్, శ్రీదేవి, రీగల్, సంగీత్, పిక్చర్ పాలెస్. మంగళగౌరి—సంగం, సేనత కూతురు — మీరా. నిజయలక్ష్మి, మనోహర్. రాముడు వరుడుడు- వెంకట రమణ70, పారడైజ్ కోడలొస్తున్నారు జాగ్రత్త — వెంకటేశ్వర, అజంతా. పిల్లజమిందార్ — మజాన్. హరేకృష్ణ హరోరాధా—బసంత్. సీతారాములు —సుదర్శన్ 70. బండోడు గుండమ్మ— సంధ్య 70, రాజేశ్వర్. రామాయణంలో పిడకలవేట—శాంతి. గోపాలరావుగారి అమ్మాయి—సుదర్శన్ 35, అలంకార్. భక్త తుకారాం—సాగర్. జెబ్బులి—స్వామి. గయ్యాళి గంగమ్మ—అప్సర. శంకరాభరణం— నర్తకి. కేటుగాడు—బాలాజీ. కిలాడి కృష్ణుడు ఇంద్రధనుస్సు — అంజలి.

—జగత్. చుట్టాలున్నారు జాగ్రత్త—శారద.

హిందీ :— జేరహమ్ —ప్రభాత్ 35, స్కైలైన్, సూరజ, జియా, శోభన, ఆనంద్. నీయత్ —జమ్మత్. క్రీంగాండ్. మధుమతి—దిలీప్‌షాప్, సుధ. టోస్సా ప్రభాగ్ 70, విక్రాంతి, అల్కా, రావ్, శాంప్రశాంత్. లూట్‌మార్ — రాయల్, ఆశా, నటరాజ్. క్రి420—ఫిన్ 35. కర్ — సంతోష్70. సాదిన్ సాన్‌కే — సప్న 35. ఖుర్బాని ఫర్‌హిన్70. మినర్వా. ఏక్‌బార్‌ఫిర్ — రామకృష్ణ 35. ఫిర్‌వహిరాత్ —నవ్‌రంగ్. ఆనంద్—మిని పాలెస్. ఏజెంట్ విరోద్— ప్రకాష్. సావన్ కో ఆనేదో—అంబ.మజబూర్—తారకరామా. సర్వరిక్—షేష్‌మహల్. తోడిసీ జేవఫ్ — రామకృష్ణ 70, మంజు. బ్రేక్‌పేబ్రేక్ — సత్య. హత్యర—కల్పన. జహరా—అశోక్.

ఇంగ్లీషు:— [illegible] ప్రేమ్ జ్వాలా— [illegible] — [illegible] — సంగీత్. [illegible] — [illegible] (1—45 [illegible]).

మలయాళం:— ఆర్ధరాత్రి అనుభవం— లైట్‌హౌస్.

ఉదయం సినిమాలు

తెలుగు: — భక్త శిరియాళ — సంధ్య. రాజేశ్వర్. శాంతి— త్రశాంత్, నర్తకి. రామాయణంలో పిడకలవేట— నటరాజ. మంగళగౌరి— వెంకటరమణ 70, అంజలి. శంకరాభరణం — మంజు. మదన మంజరి — శాంతి, అజంతా. బండోడు— గుండమ్మ— లత. పాలెప్పుడు హరోరాధ— చిత్రాణి. మేనత్తకూతురు— వెంకటేశ 70. సింగపూర్‌లో కిలాడీలు— ప్రభాత్ 70. నాయిల్లు నా వాల్లు— సత్య. రైతుబిడ్డ— మీరా. అన్నదమ్ముల సవాల్— బసంధా. పాండురంగ మహాత్మ్యం— కల్పన. కొంటె మొగుడు పెంకి పెళ్ళాం— విక్రాంతి. జమీందార్— సుదర్శన్ 70. నూభూమి— సుదర్శన్ 35. చుట్టాలున్నారు జాగ్రత్త — సంగం. మాయా బజార్— సుభాష్. గూటిలోని రామచిలక— పారడైజ్. నిలువుదోపిడి — సాగర్. శకుంతల — శ్రీదేవి. గూడచారి 116— బాలాజీ. మదన కామరాజుకథ— కారుడ. భర్తపేరిట — కమల్. శ్రీ వేంకటేశ్వర వైభవం — ప్రకాష్.

హిందీ:— షాయిద్— ఫర్‌హిన్ 70. మహాదేవ్‌జీ— సప్న 35. గోల్‌మాల్— రిబిరీ. పేహర్— జమ్మత్. హర్యాలీ అవుర్ రస్తా— అశోక్. జానే అంజానే— అంజా. ఘరోండ— దిలీప్. తరానా— రాయల్. ఎగ్రిమెంట్— ఫిన్ 35. సితారా— సంతోష్. అనర్థిత్. చల్‌తావుర్జా— నవ్‌రంగ్. బిన్ ఫూల్‌కే బఛ్చా— సంగీత. పరిస్థా ఏకాతిల్ బిన్‌మోకేబచ్చే— సంగీత.

ఇంగ్లీషు:— ఎట్ హోమ్ ఎమాంగ్ స్ట్రేంజర్స్— [illegible] — [illegible] — [illegible] —

[illegible]

[illegible] 22.10.80 నుండి మొదలైనవి [illegible] కాయి బోర్డ్ ఆఫీసులు ప్రారంభ [illegible]. కొంచి సీట్లు మాత్రమే [illegible] ఐ. టి. ఐ, మోడరన్ [illegible], [illegible], విజయవాడ—3.

వైద్యం

కటరాక్టు (పొర), పక్షవాతం పైలేరియా (బోద, వాపు) పోలియో అస్మా (ఉబ్బసం) లకు పూర్తి విముక్తి,
డా. సి. వి. రావ్, కాకినాడ—4.



కడపజిల్లా శిద్దవటంలో జైకిసాన్ సన్నకారు రైతుసంఘంవారు నిర్మించుకున్న పాఠశాల భవనానికి ఇటీవల ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు గావించబడిన సమావేశంలో అటవీశాఖ చీఫ్ కన్‌సర్వేటరు శ్రీ సి. వి. కొండారెడ్డి అధ్యక్షత వహించిన చిత్రం. రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి శ్రీ బి. కె. రావు, సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ పి. రమణారెడ్డిని చిత్రంలో చూడవచ్చు.

భారత ప్రభుత్వము
డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్
సివిల్ ఇంజనీరింగ్ డివిజన్,
నెల్లూరు జిల్లా, ఏ. పి.

శ్రీహరికోటనందుగల ఎస్. టి. ఇ. ఎస్ నిర్వహణకై భవనం నిర్మించుటకు సంబంధించిన టెండరు నోటీసు సి.ఇ.డి/సి.ఎస్.ఇ/18/80—81 ను పాక్షికంగానవరిస్తూ టెండరు డాక్యుమెంట్లు జారీ తేదీ 4—11—1980 నాటికి పొడిగింపబడింది. టెండర్ల తేది 10—11—80 వాడు మ. 3 గం. వరకు అందుకోబడి, అదేరోజున మ. 3 గం.ల తర్వాత తెరువబడును. టెండరు నోటీసునందు గల యితర నియమ నిబంధనలలో మార్పులేదు. ఈ నోటీసుకూడా టెండరు నోటీసు భాగముగా వుండును.

643 (194)/80

తెలివైన సలహా...
ఈ నెల
ఖేతాన్
ఫ్యాన్
కొనండి
అధిక పైకం
అధా చేయండి
ను ధా
ఎంటర్ ప్రైజెస్
కలెక్టర్సు ఆఫీసు రోడ్,
అర్మూరు.
Khaitan fans

అమ్మకం! అమ్మకం!!
పాక్కోబ్రా
రెండవరకం
నవంబరు 8వ తేదీ వరకు
5 నుండి 50%
వరకు తగ్గింపు
హైద్రాబాద్ ఎంబ్రాయిడరీమార్ట్
2—1—64/2, 1 వ అంతస్తు,
టొబాకో బజార్,
సికిందరాబాదు-500003.
అమెరికన్ జార్జెట్, షైఫాన్, ఆర్గంజా, కాటన్ వగైరాలపై అభిరుచే మనోజ్ఞమైన ఎంబ్రాయిడరీల నుండి ఎన్నుకోండి.

ఇండియన్ నేవీ
పూర్వ నౌసేనా కమాన్ విశాఖపట్నం
కాంట్రాక్టులు 1981-82

1—4—81 నుండి 30—9—81/31—3—82 వరకుగల కాలమునందు లూ[illegible] నౌసేనా కమాన్, విశాఖపట్నంవారిచే కోరబడుచున్నవి. (1) జేన్ విక్యులింగ్ యార్డ్ [illegible] విశాఖపట్నంకు సంబంధించినవి. (ఎ) మాంసము, మాంసపు తునకలు. సుమారు విలువ—1 రు.50,000. (బి) తాజాకూరగాయలు, సుమారు విలువ రు. 2,00,000. (సి) తాజా గడ్డిపాయలు—సుమారు విలువ రు. 50,000. (డి) బస్. ఎం. ఎం. యు. పి. సుమారు విలువ: రు. 15,000. (ఇ) మామూలు వంట చెరకు—సుమారు విలువ: రు. 40,000. (ఎఫ్) కంటబోగ్గు. సుమారు విలువ: రు. 15,000. (జి) స్టిక్/స్టిక్ నున్నము (నేవల్ స్టోర్ రేటు, విశాఖపట్నంవారికి మాత్రం) సుమారు విలువ: రు. 15,000. టెండర్లు అందుకొనబడు/తెరువబడు తేది మరియు సమయం: 28—12—80 నాడు మ. 12 గం.. (హెచ్) గోయాతుచేసిన కోళ్ళు సుమారు విలువ: రు. 3,50,000. (ఐ) కోడిగ్రుడ్లు: సుమారు విలువ: రు. 2,80,000. (జె) తాజా చేపలు (సముద్రపువి) సుమారు విలువ రు.100000 (కె) తాజాపండ్లు: సుమారు విలువ: రు. 1,50,000. (ఎల్) తాజా బంగాళాదుంపలు, సుమారు విలువ రు. 1,00,000. (ఎం) ముక్కలుకోసి మరియు కాగితం చుట్టబడిన తెల్ల లోట్టి. సుమారు విలువ: రు. 4,00,000. టెండర్లు అందుకొనబడు/తెరువబడు తేది మరియు సమయం: 24—12—80 నాడు మ. 12 గం. (2) శుష్కరన్ నేవల్ కమాన్ మరియు లేదా మూడు నేవల్ కమాండ్స్ అన్నింటికీచేరే అవసరమైన కాండిమెంట్సు. సుమారు విలువ: రు.8,00,000. శుష్కరన్ నేవల్ కమాండ్ మరియు లేదా మూడు నేవల్ కమాండ్స్‌కు చేరే— గరమ్‌మసాలా— సుమారు విలువ: రు. 2,00,000. టెండరు తేది: 29.12.80 నాడు మ. 2.30 గం. అందుకొనబడి అదే రోజు మ. 3 గం. తెరువబడును. (3) జి. ఎన్. ఎస్. నర్కార్స్, విశాఖపట్నం. పాదరక్షల మరమత్తులు. సుమారు విలువ: రు. 45,000. టెండర్లు అందుకొనబడు/తెరువబడు తేది: 26—12—80 నాడు మ. 12 గం. (4) జి. ఎన్. ఎస్. నర్కార్స్/బస్ విక్యులింగ్ యార్డు, విశాఖపట్నం. సైనిక మరియు పౌరవుద్యోగుల యూనిఫారములు కుట్టుట. సుమారు విలువ: రు. 50,000. టెండర్లు అందుకొనబడు/తెరువబడు తేది మరియు సమయం 26—12—80 నాడు మ. 12 గం. లకు (5) విశాఖపట్నం నద్ద నేవల్ ఎస్టాబ్లిష్‌మెంట్సు/నౌకలు:— (ఎ) పబ్లిక్ దుస్తులు శుభ్రపర్చుట. సుమారు విలువ: రు. 5,000. (బి) అనువర్తికి నున్నం చేయుట. సుమారు విలువ: రు. 20,000. (సి) వేయింగ్ స్కేలుల మరమత్తులు నావల్ హోల్, నిర్వహణ మరియు తనిఖీ. సుమారువిలువ: రు. 40,000. (డి) గుర్తింపు కార్డులకు, మరియు పాస్‌పోర్టుకొరకై సైనికులు మరియు పౌర వుద్యోగుల ఫోటోగ్రాఫులు తీయుట. సుమారు విలువ: రు. 30,000. టెండర్లు అందుకొనబడు మరియు తెరువబడు తేది మరియు సమయం: 26—12—80 నాడు మ. 12 గం. అంగీకరించబడిన సేవా కాంట్రాక్టర్లు మరియు లేనిపక్షాన దరఖాస్తులయందు వారు సేవా కాంట్రాక్టులయందు ఆసక్తిగల్గియున్నది తెలియపర్చుము, ప్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్—చీఫ్, శుష్కరన్ నేవల్, కమాండ్, విశాఖపట్నం—530014 వారికి కనీసం 20—11—80 నాటికి చేరునట్లు పంపవలెను. davp 681 (49)/80

ముద్రాసు మార్కెట్:
వేరుసెనగ నూనె వ్యాపారంలో మాంద్యం

ముద్రాసు, అక్టోబరు 27:

వర్షాలు త్వరలో రాకపోతే వేరుసెనగ పంట సకాలంలో బందే అవకాశంలేదు. ఇప్పటికే చాలా ప్రాంతాలలో ఈ పంట దెబ్బ తిన్నది. పిలాకాలపు పంట అనికున్న దానికంటే బాగా తగ్గి పోలుందని వ్యాపార వర్గాలవారు అన్నారు. పిలాకాలపు పంట ఇప్పుడిప్పుడే మార్కెట్‌కు రావడం ప్రారంభమైంది.

గతవారం ఆరంభంలో సుమారు 300 టన్నుల సరుకు రాగా, వారాంతంలో 170 టన్నులకు మించి రాలేదు.

గతవారంలో దసరా తర్వాత వేరుసెనగ నూనె క్వింటాల్ రు. 1025 పలికింది. ఆ తర్వాత ఈ రేటు రు. 1030 కి పెరిగింది. వారాంతానికి తిరిగి అయిదు రూపాయలు తగ్గింది.

దీపావళి పండుగ సందర్భంగా నవంబరు మొదటి వారంలో వేరుసెనగ నూనె ధర పెరుగుతుందని భావిస్తున్నారు. శుక్రవారంనాటి క్వింటాల్ రు. 1020 చొప్పున 171 క్వింటాళ్ల సరుకు విడుదలైంది. శనివారం మధ్యాహ్నం ధర కూడా పై విధంగానే వుంది.

సామోరిన్ నిల్వలు మార్కెట్‌లో అంతగా లేవు. దీని ధర రు. 1040 వరకు వున్నది. కొబ్బరినూనె ధర గత వారంలో టిన్ను రు.334 నుంచి రు. 352 వరకు పెరిగింది.

మార్కెట్ ధరలు

ముద్రాసు, అక్టోబరు 27: గతవారం మార్కెటు ధరలు ఈక్రింది విధంగా ఉన్నాయి:

బియ్యం మొదటి రకం: (నెల్లూరు)
75 కె. జి. రు. 210—215
రెండవరకం రు. 190—195
జయ క్వింటాల్ రు. 205—210
పొన్ని 75 కె. జి. రు. 210—215
జి. ఆర్. 20 రు. 185
ఆంధ్రముప్పోరి రు. 260—265
చిల్లర రు. 2.50—3.00
దుస్సుపు బియ్యం:
పొన్ని 75 కె. జి. రు. 218—220
జి. ఆర్. 20 రు. 180—185
కార్ రు. 160—165
చిల్లర రు. 2.30—3.00
ముతక ధాన్యాలు:
నల్ల క్వింటాల్ రు. 104
జొన్న క్వింటాల్ రు. 120
రాగి క్వింటాల్ రు. 145
శనగలు క్వింటాల్ రు. 480—500
పెసరపప్పు క్వింటాల్ రు. 610—635
చిల్లర ధర కిలో రు. 6.50
కందులు క్వింటాల్ రు. 340—350
కందిపప్పు క్వింటాల్ రు. 465—555
చిల్లర ధర కిలో రు. 5.00—5.80
మినుములు క్వింటాల్ రు. 300—320
మినప పప్పు 90 కె.జి. రు. 355—418
చిల్లర ధర కిలో రు. 4.40—4.60
పెసలు క్వింటాల్ రు. 400
పెసరపప్పు 90 కె.జి. రు. 385—425
చిల్లర ధర కిలో రు. 5.00—5.25
మిరప రాంనాడ్ క్వింటాల్:
కొత్తది రు. 480—600
పాత రు. 450—500
పట్టాలు రు. 550—600
చిల్లర ధర కె. జి. రు. 6.00
ధనియాలు (గుంటూరు)
క్వింటాలు రు. 500—550
గుంతకల్లు రు. 480—500
చిల్లర ధర కిలో రు. 5.00 5.50
పల్లాల్లి క్వింటాల్ (పెద్దవి) రు. 250—260
చిన్నవి రు. 140—150
చిల్లర ధర కిలో రు. 3.00—3.60
బెంగుళూరు క్వింటాల్
1979 ప్రత్యేకరకం రు. 560—570
1 వ రకం రు. 500—520
రెండవ రకం రు. 450—470
మూడవరకం రు. 400—420
నాల్గవ రకం రు. 300—350
1980 ప్రత్యేకరకం రు. 800—850
1 వ రకం రు. 770—800
2 వ రకం రు. 650—700
చిల్లర ధర కె.జి. రు. 6.50—9.00
చిల్లంగి క్వింటాల్ స్పెషల్ రు. 530—540
మొదటిరకం రు. 500—520
రెండవరకం రు. 470—480
చిల్లర ధర రు. 4.75—5.50
గోధుమరంగు పంచదార:
మొదటిరకం క్వింటాల్ రు. 450—470
రెండవరకం రు. 430—440
కుంకుడు కాయలు క్వింటాల్
కొత్తవి 1వ రకం రు. 580—600
సాధారణం రు. 500—520
చిల్లర ధర కిలో రు. 6.80—7.00
పసుపు: సేలం క్వింటాల్ రు. 330—350
ఈరోడ్ రు. 220—230
చిల్లర ధర కె.జి. రు. 6.00

అధ్యక్ష పద్ధతి పాలనకు మద్దతు

న్యూఢిల్లీ, అక్టోబరు 27:

అధ్యక్ష పద్ధతి ప్రభుత్వమే భారత దేశానికి ఉత్తమమైన ప్రత్యామ్నాయమని వ్యాపారుల సమావేశం మొదటి రోజు చర్చలలో పాల్గొన్న వారిలో ఒక్కరు మినహా మిగతా అందరూ అభిప్రాయపడ్డారు.

గత 33 సంవత్సరాలలో తలెత్తిన అనేక సమస్యల వల్ల ప్రస్తుతం అమలులో వున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమైందనీ వక్తలు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వీయార్ అధ్యక్షతనేలు, ఆంధ్రప్రదేశ్ సభ్యుడు శ్రీ భ. వెంకటరావు మాత్రం ఈ అభిప్రాయంతో ఏకీభవించలేదు.

అధ్యక్ష పద్ధతి ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ ఆయన దేశంలోని సమస్య లన్నిటినీ పరిష్కరించడానికి అట్టి ప్రభుత్వం మంత్ర దండం ఏమీ కాదని అన్నారు.

లోక్‌దళ్ కార్యకర్తల అరెస్టు

సమావేశం ఏర్పాటు చేయబడిన విజ్ఞాన భవన్ ముందు ఈ రోజు ఉదయం 15 మంది లోక్‌దల్ కార్యకర్తలు స్వచ్ఛందంగా అరెస్టయ్యారు.

వీరికి లోక్‌దల్ ఢిల్లీ విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీ హేమరాజ్ ఆర్య నాయకత్వం వహించారు. వీరిని అరెస్టు చేసిన పిమ్మట సంబంధిత కోర్టుకు తీసుకుని వెళ్ళినట్లు పోలీసులు తెల్పారు.

సమావేశాన్ని బహిష్కరించవలసిందిగా ఢిల్లీ ప్రదేశ్ యువ లోక్‌దల్ తాయర్లు పిలుపు నిచ్చింది.

సమావేశాన్ని పాలకపక్షం ఏర్పాటు చేసిందని లోక్‌దల్ చెబుతున్నది. అయితే ప్రభుత్వం ఈ సమావేశానికి ఏవిధమైన నిధులు సమకూర్చలేదని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

పారిశ్రామిక రంగంలో ఫ్రాన్స్ సహకారం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

భారత, ఫ్రాన్స్ దేశాల మధ్య సాంకేతిక ఆర్థిక సహకారాన్ని మరింత పెంపొందించుకునే అవకాశాల గురించి కేంద్ర పరిశ్రమల శాఖ సహాయమంత్రి డాక్టర్ మన్‌జిత్ చదానా ఫ్రాన్స్ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ ఆంద్రే గిండుడతో పారిస్‌లో చర్చలు జరిపారు.

ఉభయదేశాల మధ్య ముఖ్యంగా ఆటోమొబైల్ ఇంజనీరింగ్, సిమెంటు, కాగితం పారిశ్రామిక యంత్ర సామాగ్రి తదితర ఉత్పత్తులకు సంబంధించి సహకారాన్ని పెంపొందించే అవకాశాల గురించి వారు చర్చించారు.

అన్నిరంగాలలో పది శాతం పారిశ్రామిక అభివృద్ధిని సాధించాలన్న భారతప్రభుత్వ విధానం గురించి డాక్టర్ చదానా, ఫ్రాన్స్ ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ విషయంలో తాము తాయత్తులో సహకారం దోహదం గలదని శ్రీ ఆంద్రే పోవిరా ఇచ్చారు. ఫ్రాన్స్ లక్షు, మధ్యతరహా పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ప్రాటినాతో కూడా డాక్టర్ చదానా చర్చలు జరిపారు.

ప్రమాదాలకు కారణమవుతున్నది దెయ్యమా?

వలవల, అక్టోబర్ 27:

ఖిల్లాడకు సమీపంలో ఉన్న బంగారిగ్రామం గ్రాండ్ ట్రంక్ రోడ్డుకు ఆనుకుని ఉన్నది. ఈ రోడ్డుమీద ఉన్న వంతెన మలుపులో గత కొన్ని నెలలుగా అనేక లారీలు ప్రమాదానికి లోను అయ్యాయి. ఈ రోడ్డుమీద ప్రయాణించే వాహనాలు పగిలా అర్ధరాత్రి వేళప్పుడు ఆ మలుపులో ప్రమాదానికి గురి అవడం ప్రజలలో అనేక రకాల చర్చలకు, భయాందోళనలకు దారి తీసింది. దానికితోడు ప్రమాదంనుండి బ్రతికి బయటపడిన ఆ వాహనాల డ్రైవర్లూ ఒక చిత్రమైన విషయాన్ని చెబుతున్నారు. అర్ధరాత్రివేళ ఆ మలుపునుండి వెళ్తున్న వాహనాల కెదురుగా తెల్లని వస్త్రాలు ధరించిన ఒక మానవాకృతి అటూ, ఇటూ పచ్చిగెత్తుతూ డ్రైవర్ల ఏకాగ్రతను చెడగొడ్తుందని, డ్రైవర్ల కంగారువల్ అదుపు తప్పిన వాహనాలు ప్రమాదానికి గురి అవుతున్నాయని చెబుతున్నారు. (హి. స.)

ఉత్తమ గ్రంథాలు
సరసమైన ధరకి ఎన్. బి. టి. సమర్పణ

బాలలు, నవశిక్షితులు, యువకులు, వయోజనులు చదివి ఆనందించతగ్గ అనేక రకాల పుస్తకాలు, ఆసక్తిదాయకమైన అనేక విషయాలపైన, ప్రతి వ్యక్తికీ అందుబాటులోవుండే ధరకి లభించే ఈ పుస్తకాలు ఇంగ్లీషులోను, తదితర భారతీయ భాషలన్నింటిలోను వెలువడ్డాయి.

ఇటీవల వెలువడ్డ కొన్ని పుస్తకాలు

కందుకూరి వీరేశలింగం :	కొడవటిగంటి కుటుంబరావు	రు. 7-50
భారతి వచన రచనలు :	చల్లా రాధాకృష్ణశర్మ	రు. 8-00
సమిష్టి కుటుంబం :	ఎస్. దక్షిణామూర్తి	రు. 11-25
పూర్ణకుంభం :	కె. శివసత్యనారాయణ	రు. 11-00
సముద్రము-నీటిచుక్క :	పోకూరి రామములు	రు. 20-00
అంతరిక్ష యాత్ర :	ఎ. వి. ఎస్. రామారావు	రు. 8-00
అయోధ్యారాజకుమారుడు:	దాసు వామనరావు	రు. 1-50

మా పుస్తకాలు ప్రముఖ విక్రేతలవద్ద యింకా లభిస్తాయి,

ఎన్. టి. సి. బుక్ సెంటర్
సిటీ సెంటులు లైబ్రరీ
అశోకనగరం, హైదరాబాదు - 500020

విక్రేత అధికారి,
నేషనల్ బుక్ ట్రస్ట్,
ఎ-5, గ్రీన్‌పార్కు, కొత్త ఢిల్లీ-110016

నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా.

ఇదిగో!
మీ కళ్ళకు మిరుమిట్లు గొలిపే తెల్లదనానికీ, తళతళలకు...





అదనంగా ఉతికే శక్తితో
గోద్రెజ్ ఉత్పాదన
CHAITRA-0122 TEL

ఆంధ్రప్రదేశ్ పోలీస్

ఆంధ్ర పోలీస్ సబార్డినేట్ సర్వీసునందు స్కేలు రు. 575—20—775—25—950 నందు డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ సర్వీస్‌కు చెందిన రిజర్వు సబ్—ఇన్‌స్పెక్టర్లుగా పనిచేయుటకుగాను అభ్యర్థుల నుండి దరఖాస్తులు లేదా 15—12—80 నాటికి అందుకుండు నందుకు సంబంధించిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారికి లేదా కమాండెంట్ ఎస్. ఏ. ఆర్., సి. పి. ఎల్., హైదరాబాద్‌వారికిగాని చేరునట్లు కోరబడుచున్నది. ఈ క్రింది నివరించినవిధంగా, 30 ఖాళీలు వున్నవి.

పరుస నెం.	రేంజి పేరు	ఒసి	బిసి—ఎ	బిసి—బి	బిసి—సి	బిసి—డి	ఎస్‌సి	ఎస్. టి.	మొత్తం
1.	విశాఖపట్నం రేంజి: (జోన్—1)	2	—	—	1	1	1	—	5
2.	ఏలూరు రేంజి: (జోన్—2)	1	—	—	—	—	—	—	1
3.	గుంటూరు రేంజి, (జోన్—3)	2	—	1	—	—	—	—	3
4.	వరంగల్ మరియు కరీంనగర్ రేంజి, (జోన్—5)	10*	1	1	1	—	1	1	15
5.	హైదరాబాద్ రేంజి, (జోన్—6)	1	—	—	1	—	—	—	2
6.	ఎస్. ఏ. ఆర్. సి. పి. ఎల్. అంబర్‌పేట్ (6 నూత్రాల పథకం క్రింద స్థానికంచేయబడలేదు)	2	1	—	—	—	1	—	4

*ఒక ఖాళీ మాజీసైనికునికి కేటాయించబడింది. తగిన మాజీసైనికుడు లభ్యంగానిపక్షంలో యీ ఖాళీ బహిరంగ పోటీకి బదలివేయబడును.

ఒక్కొక్క రేంజీనందుగల ఖాళీల సంఖ్యను ఒకవేళఅవసరమని భావించినపక్షంలో తరువాత తేదీలలో మార్పు చేయబడును.

2. అభ్యర్థి యీ క్రిందివాటిని సంతృప్తిపర్చవలెను.
(ఎ) ఇతడు భారత పౌరుడై వుండాలి.
(బి) ఇతను కనీస సామాన్య విద్యార్హతలు అనగా మెట్రిక్యులేషన్, ఎస్. ఎస్.ఎల్. సి., ఎస్. ఎస్.సి., లేదా రాష్ట్ర ప్రభుత్వముచే పైన చెప్పినవాటికి సమానమైనదని నిర్ణయించిన పరీక్షగాని, లేదా ఎయిర్ క్రాఫ్ట్ మెన్‌కు చేరు రీక్లాసిఫికేషన్ కోరకై నా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఎడ్యుకేషనల్ పరీక్షగాని తప్పనిసరిగా పూర్తి అర్హత పొందియుండాలి.
(సి) ఇతను తేదీ 1—7—1981 నాటికి 21 యేండ్లు పూర్తియై యుండి, 23 యేండ్లు దాటియుండరాదు.
గమనిక:— పైన చెప్పిన హెచ్చువయోపరిమితిని బి. సి., ఎస్. సి., ఎస్. టి. వారి విషయంలోను, మరియు షెడ్యూలు ప్రాంతాలలోని అదిమ తెగలవారి విషయంలోను 5 యేండ్లు సమానంగా హెచ్చింపబడును.
(డి) ఇతడు 167.6 సెం.మీ.లకు తగ్గకుండా ఎత్తు, దాని చుట్టుకొలత 86.3 సెం. మీ. లు వుండి, 5.00 సెం. మీ. లు పెంచగల్గి వుండాలి.
(ఇ) ఇతడు మంచి పొష్టమంగల్గి వుండి, మంచి ఆరోగ్యవంతుడై వుండాలి. చురుకైన అలవాట్లుగల్గి వుండి, శారీరక లోపములుగాని లేదా ప్రభుత్వ సేవలకు అనర్హుడిగా చేయు సమాచార మేమీ వుండరాదు.
(ఎఫ్) ఇతని ప్రవర్తన మరియు పూర్వచరిత్ర ఈ ఉద్యోగికి తగినవిధంగా వుంటాలి.
3. దరఖాస్తు ఫారములు మరియు ఇతర వివరాలు యిందుకు సంబంధించిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు వారినుండి లేదా కమాండెంటు ఎస్.ఏ.ఆర్., సి. పి. ఎల్. అమీర్‌పేట, హైదరాబాద్‌వారినుండి స్వంత చిరునామా మరియు తగినన్ని తపాలాస్టాంపులు అంటించిన కవరును అభ్యర్థనకు జతపర్చినంగాని లేదా స్వయంగాగాని పొందవచ్చును. ఇటువంటి కవర్లతోపాటుగా అభ్యర్థనను పంపనిపక్షంలో ఏ విధమైన చర్యా తీసికొనబడదు.

ఎం. వి. నారాయణరావు,
డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్.

DIPR No. 1513/C2/Advt-II/80

విజయవంతమయిన 4 వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు — 2—30 6—00 9—00



సుదర్శన్ 35 ఎం ఎం ఏ/సి హైదరాబాద్ అలంకార్ సికిందరాబాద్
కాకతీయ 70 ఎం ఎం ఏ/సి వరంగల్ నర్తకి ఖమ్మం

అడ్వాన్స్ బుకింగ్:— ఆన్ థియేటర్లలోనూ రోజు ఉ. 11—00 గం. నుండి మ. 1.00 గంటల వరకు. సా. 4.00 గంటల నుండి 5.30 గంటల వరకు కలదు.

గంటల పంచాంగం

1980వసం. అక్టోబరు 28మంగళవారం శ్రీ రుద్ర నామ సం. ఆశ్వయుజ బహుళ పంచమి వ. 11—04, ఆర్ద్ర రా. 2—15, వర్జ్యం వ. 11—06 ల 12—39 కు.

1980వ సం. అక్టోబర్29 బుధవారం బహుళ షష్ఠి వ. 10—00, పునర్వసు రా. 2—26, వర్జ్యం వ. 2—20 ల 3—57 కు.

శివలెంక శంభుప్రసాద్
స. సంపాదకుడు
(1932 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నెరవర యప్రియము తనమనంబునకును దా
నొరులకు నని సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీరుద్రనామసం. ఆశ్వయుజబహుళపంచమి
మంగళవారం

పట్వారీకి ఉద్వాసన

తమిళనాడు గవర్నరు శ్రీ ప్రభుదాస్ పట్వారీని రాష్ట్రపతి ఉద్యోగంలో నుంచి తీసివేశారు. శ్రీ పట్వారీ సేలమ్‌కి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఢిల్లీనుంచి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రతినిధి ఒకరు ఆయనకి ఉద్వాసన లేఖని అందచేశారు. గవర్నరని రాష్ట్రపతి బర్తరఫ్ చెయ్యటం ఇదే మొదటిసారి అని చెప్పబడుతోంది. జనతా ప్రభుత్వం నియమించిన గవర్నరులలో శ్రీ పట్వారీ ఒకరు. శ్రీమతి గాంధీ తిరిగి ప్రధాన మంత్రి అయిన తరువాత ఈయన తప్పుకుంటారని అనుకున్నారు కాని అలాగ జరగలేదు. చివరకి ఆయనని బలవంతంగా తప్పించారు.

శనివారంనాడు ప్రధాన మంత్రి శ్రీమతిగాంధీ ఒక న్యాయవాదుల సమావేశంలో మాట్లాడుతూ అవసరమయితే దేశంలో నడుస్తున్న ప్రభుత్వం పద్ధతి మారాలని అన్నారు. ఆమెపార్టీ ఏర్పాటు చేసిన ఈ సమావేశం సాధించినది ఏమిటో తెలియదు కాని అందులో జనతా, ఇతర ప్రతిపక్షాలు ఖండింపబడటం మాత్రం జరిగింది. భారతీయ జనతాపార్టీ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయి హైదరాబాదులో చేసిన ప్రసంగంలో ఒక హెచ్చరిక ఉంది; అధ్యక్షుడి పద్ధతి ప్రభుత్వాన్ని గురించి మాట్లాడటం ప్రజాస్వామ్యాన్ని చులకన పరిచే ఉపాయంలో ఒక ఎత్తు అని ఆయన అన్నారు.

బిటన్‌పాలన కింద చాలా కాలం ఉన్న భారత ఉపఖండంలో ఆ దేశంయొక్క భాషతో బాటు అక్కడ పెంపొందిన రాజకీయ సంప్రదాయాలు, సంస్థలు కొన్ని ఇక్కడకూడా నెలకొనటంలో ఆశ్చర్యమేమీ లేదు. ఈ ఉపఖండంలో ఉన్నంత వైవిధ్యం భాష, జాతి, మతం విషయంలో ప్రపంచంలో ఇంకెక్కడా లేకపోవచ్చు. ఒకనాటి ఇండియా ఇప్పుడు భారతదేశం, పాకిస్తాన్ బంగ్లాదేశ్‌లుగా ముక్కలయింది. పాత సంస్థానాలు ఎన్నో పోయాయి. పాత రాష్ట్రాల బదులు కొత్తవి అవతరించాయి. కొన్ని చిన్నవి అయితే మరికొన్ని పెద్దవి అయ్యాయి. ఒకే దేశంగా గుర్తింపబడుతున్నప్పటికి ఇండియాలో కొన్నిచోటులలో అందరికి సమానమయిన అవకాశాలు లేవు. కొన్ని ప్రాంతాల వారికి ఇతరప్రాంతాల వారికి లేని ప్రత్యేకహక్కులు ఉన్నాయి ఇవన్నీ ఆధునిక కాలంలో వచ్చే మార్పులకి ఉదాహరణలు.

పరిణామాలు ఇంత వేగంగా వచ్చే ఈ కాలంలో ప్రభుత్వం నడిచేపద్ధతి మారటమూ వింత కొలుపవసరం లేదు. భారతీయ సంప్రదాయంలో చీలిక అన్నదానికి అతి ముఖ్యమయిన స్థానం ఉంది. ఎన్నో రకాల సంస్థలు ఎప్పటికప్పుడు ముక్కలవుతూనే ఉంటాయి. ఇక్కడి రాజకీయపక్షాలు సయితం ఈ సంప్రదాయాన్నే అనుసరిస్తున్నాయి. వైవిధ్యం అన్నది ఇంత ఉన్నప్పుడు ఇక్కడ 'ఫెడరల్' పద్ధతి ప్రభుత్వమే ఉండాలన్నవాదం సమంజసంగా తోస్తుంది. భారతదేశంలో కేంద్ర ప్రభుత్వానికి అర్థిక విషయాలలో అధికారం ఎక్కువ. తక్కిన విషయాలలో అంత లేదు. ఈ రెండు దాతులూ పరస్పరం విరుద్ధంగా ఉన్నాయన్న వ్యాఖ్య ఈ నాటిది కాదు.

భారతదేశం యొక్క ప్రభుత్వం పద్ధతి పునర్నిర్మాణం జరిగినట్లయితే రావలసిన ఒక పెద్దమార్పు రాష్ట్రాల పరిణామాలకి సంబంధించినది రాష్ట్రాలు కొన్నిమరీ పెద్దవిగా ఉండి పరిపాలన బాగా జరగటంలేదు, కేంద్ర ప్రభుత్వంయొక్క స్వరూపం మీద వీటి పరిమాణంయొక్క ప్రభావం అధికంగా ఉంటోంది. చిన్నరాష్ట్రాలు ఎన్నో ఉండటం మంచిదనిపిస్తుంది. అంతేకాకుండా అన్ని రాష్ట్రాలకి కేంద్ర ప్రభుత్వంలో సమానమయిన వోటింగు బలం ఉండటం మంచిది. అంటే, కొన్నిలక్షల జనాభాకల రాష్ట్రానికీ, కోటి లేక కోట్లు జనాభాకల రాష్ట్రానికి కేంద్రంలో సమానమయిన వోటుబలం ఉండాలన్న మాట. అప్పుడు ఒకే రాష్ట్రం వారు ఎల్లకాలం ఇతరులమీద ఆధిక్యం వహించటం ఉండదని అనుకొనటానికి అవకాశం ఉంది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కొన్ని శతాబ్దాల అభివృద్ధి, పరిణామంవలన పాశ్చాత్య దేశాలలో ఒకస్థాయిని చేరుకుంది. భారతదేశంలో ఈ వ్యవస్థ అవతరించటానికి తోడుపడిన రాజకీయ నాయకుల తరం ఇంచు మించు అంతం అయినట్లే తోస్తుంది. ఇక్కడ నిరంకుశపరిపాలనని నెలకొల్పటం ఎంత తేలికో 1975 జూన్‌లో జరిగినదంతా స్పష్టంగా నిరూపించింది. కనీసం వాంఛనీయమయిన ప్రభుత్వం పద్ధతిని గురించి చర్చలు జరగటం ప్రజాస్వామ్యం ఇంకా కొనసాగుతోందని చెప్పకొనటానికి అవకాశం కలిగిస్తోందని భావించాలి.

హరిజనుల హత్యానేరంపై తిగుదికి జీవిత ఖైదు

పట్నా, అక్టోబరు 27:

నలందాజిల్లా కైలా గ్రామంలో 1978 డిసెంబరులో ముగ్గురు హరిజనులను హత్య చేసిన నేరానికి రాంజీ మహతో, లక్ష్మణ్ మహతో, హిమనందన్ మహతోలకు జీవిత ఖైదు, మరో 8 మందికి రెండేండ్ల కఠిన శిక్ష విధిస్తూ అడిషనల్ సెషన్స్ జడ్జి తీర్పు చెప్పారు.

వివాహాలు

మద్రాసులోని లావిలిన్ కంపెనీ డైరెక్టరు శ్రీ జి. డి. రాజ దంపతుల పెద్దకుమార్తె చి. సౌ. సంధ్యారాజకు, బెంగుళూరులోని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎన్. కృష్ణరాజ దంపతుల రెండవ కుమారుడు చిరంజీవి శివప్రసాదరాజుకు మధ్య బెంగుళూరు వుడ్‌లాండ్స్ హోటల్‌లో 26వ తేదీ ఉదయం 10.30కి వైభవంగా వివాహం జరిగింది. పలువురు పురప్రముఖులు, అధికారులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

రాష్ట్ర అడిషనల్ పోలీసు సూపరింటెండెంటు జనరల్ [నేరశాఖ] శ్రీ టి. పాన్నయ్య దంపతుల పెద్దకుమారుడు చిరంజీవి డా. పాల్ రవీందర్ పాన్నయ్యకు, మద్రాసులోని ప్రఖ్యాత వ్యాపారస్థులు వి. జి. పి. గ్రూపు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. జి. పణ్ణీరుదాసు రెండో కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి ఉషాపేరి పణ్ణీరుదాసుకు మధ్య వివాహం మద్రాసు సైదాపేటలోని లిటిల్ మవుంట్ లేడీ పాల్మ్ చర్చిలో 26వ తేది ఉదయం 10.30కి వివాహం వైభవంగా జరిగింది. పలువురు పురప్రముఖులు, అధికారులు వధూవరులను ఆశీర్వదించారు.

అల్పసంఖ్యాకవర్గాలు-అలజడులు

ఈదేశానికు రెండు లోజలకు ముందు ప్రారంభమైన మతకలహాలు ఇంకా ఉత్తర ప్రదేశ్ అనేక పట్టణాలు మొరాదాబాద్, అలీగఢ్, అలహాబాద్‌లో కొనసాగుతున్నాయి. అప్పటికప్పుడు విజృంభించినవిగా కాకుండా ఒక పథకం ప్రకారం కొనసాగిస్తున్నట్లు కనిపిస్తోంది. దీనికి తోడు విదేశీ హస్తం ఈ అల్లర్ల వెనుక ఉన్నట్లు ప్రభుత్వం, ప్రధాన మంత్రి పదేపదే ప్రకటిస్తున్నది. అయితే ఆ హస్తాన్ని బహిరంగం చేయటానికి మరి ఎందుకో వెనుకాడుతున్నది.

అరికట్టలేని ఈ అల్లర్లు అల్పసంఖ్యాక వర్గాలను భయపెరింత 'ఏకాంతం' చేయటమే కాక, జాతీయ ప్రయోజనాలకు ప్రమాదకరంగా పరిణమిస్తాయికూడా. ఈశాన్య రాష్ట్రాలలో ప్రారంభమైన ఆందోళనకు ఇంత వరకూ పరిష్కార మార్గం కనపడటం లేదు. కాశ్మీర్ లోయలో షేక్ అబ్దుల్లా రాజ్యంలో అలజడులు జరిగాయి. మరి వీటిని అరికట్టడంలో "పని చేయగల" ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు? కేవలం ప్రకటనలివ్వటం, పత్రికలను మతకలహాలను గురించి ప్రచారం ఇవ్వద్దని శాసించటం తోమమస్యపరిష్కారమైనట్లా?

మత కలహాలు ఏర్పడటానికిగల కారణాలను పరిశీలించి వాటిని తొలగించటానికి నిర్మాణాత్మకమైన కృషి అవసరము.

నిజానికి మత కలహాలు ఇవాళ ఏర్పడినవి కావు. దేశ విభజన జరిగినప్పటినుండి ఏదో ఒక సందర్భంలో దేశ విభజనశక్తులు తల ఎత్తుతూనే ఉన్నాయి. అల్ప సంఖ్యాక వర్గాలు అధిక సంఖ్యక వర్గాన్ని అనుమానించటం, అధిక సంఖ్యాక వర్గం, అల్పసంఖ్యాక వర్గాలను "ప్రభుత్వపు అల్లుళ్లు"గా భావించటం జరుగుతూనే ఉన్నది. ప్రభుత్వ నాయకులు, ప్రతిపక్షాలు, రాజకీయపార్టీలు అల్ప సంఖ్యాక వర్గం ప్రయోజనాలు అని అంటుంటారు. కుల మత వర్గాలను అధిగమించాలని చెబుతూనే ఉంటారు. కాని ఎన్నికలలో అభ్యర్థులకు టికెట్లు ఇవ్వటంలో అన్నిపక్షాలు (లౌకిక లేదా లౌకికేతర) ఎటువంటి వ్యత్యాసాన్ని పాటించకుండా అధిక సంఖ్యాక మతస్థులకు లేదా కులాలకే ప్రాముఖ్యం ఇస్తున్నారు. అంతేకాక ఎక్కడ కల్లోలాలు ఏర్పడినా ఆ ప్రాంతాలను హడావిడి పాటి (ఎన్నికలు ఉన్నప్పుడే) పర్యటించి ప్రకటనలు జారీ చేస్తున్నారు. బిహార్, నారాయణ పూర్ వెళ్లగలిగిన ప్రధాని మరి మొరాదాబాద్, అలీఘడ్‌లను సందర్శించటానికి ఎందుకు ప్రయత్నం చేయటం లేదు? ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం ఉన్నదనా? రాజకీయ ప్రయోజనాలకు యిచ్చినంత ప్రాముఖ్యం ప్రజా సమస్యలకు రాజకీయవేత్తలు ఇవ్వకపోవటం మన రాజకీయాలలోని ఒక దురదృష్ట కరమైన పరిణామం.

కుల మత కలహాలు జరిగినప్పుడు ఏదో ఒక న్యాయ విచారణ జరిపించటం ఒక ఆనవాయితీగా ఉన్నది. న్యాయ విచారణ వివేదిక నాధారం చేసుకొని దోషులను శిక్షించిన సందర్భాలు ఎన్ని ఉన్నాయి? కేవలం రాజకీయ ప్రయోజనాలలో అధికారం ప్రతిపక్షాలను, ప్రతిపక్షాలు అధికారపక్షాన్ని నిందించటం మినహా ఏ ఇతర చర్యలు ఈ సందర్భంలో ఇంత వరకు తీసుకోవటం జరిగింది.

మత కలహాలు కేవలం ఒక వర్గానికి సంబంధించినవి అని సరిపెట్టుకోకుండా అన్ని రాజకీయ పక్షాలు అల్ప సంఖ్యాక వర్గంలో ఏర్పడే భయాలను పోగొట్టటానికి ప్రయత్నించాలి. ముఖ్యంగా పండుగల సందర్భంలో తగిన బందోబస్తును ఏర్పాటు చేయాలి. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్తలు తీసుకొన్నట్లయితే కొంత వరకు అలజడులను అదుపులో ఉంచటం సాధ్యపడుతుంది. రక్షణ దళాలు, పోలీసు, పి. ఆర్. వి., కొంత నిగ్రహంతో వ్యవహరించవలసి ఉంటుంది. ఈ నిగ్రహాన్ని కాస్త ప్రదర్శించి ఉండినట్లయితే ఈశాన్య ఉత్తర ప్రదేశ్‌లో అలజడులు ఉండేవి కావని మొరాదాబాద్ సంఘటన తెలియజేస్తుంది.

—ఏ. కృష్ణారావు.

క్షేత్రాలు

ప్రవేశ పరీక్ష మార్కులు

ఆర్యా, వైద్య విద్య ప్రవేశ పరీక్షా ఫలితములు 29.9.1980న అన్ని దిన పత్రికల యందు ప్రకటించబడినవి. 864 స్థానాలు మాత్రమే ముద్రింపబడినవి. మిగిలిన 36 స్థానాల సంగతి ఏమిటని అనుకోవాలో తెలియడం లేదు. ఈ విషయమై వైద్య శాఖాధికారులు తగు ప్రకటన చేయవలసినదిగా కోరుతున్నాను. తాము పొందిన మార్కుల జాబితాల కోసం ప్రవేశ పరీక్ష వ్రాసిన విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

కోట రామప్రసాద్, కె. సత్యనారాయణ కనుమూరుడు, బొమ్మల వీధి, 34—94, రణబు : 534211.

మంత్రివర్గంలో స్థానం

ఆర్యా, 1978 సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు (ఐ) తరపున 175 మంది శాసనసభ్యులు ఎన్నికైనారు. అతరువాత జనతా నుండి, కాంగ్రెసు నుండి మరి యితర పార్టీల నుండి కొందరు ప్రజాద్రోహులు పార్టీ ఫిరాయించి ఇందిరా కాంగ్రెసులో చేరారు. ఇప్పుడు అంజయ్యగారి నాయకత్వంలో ఏర్పడబోతున్న మంత్రివర్గంలో ఇందిరాకాంగ్రెసు టిక్కెటు పై గెలిచిన ఆ 175 మందిలోనే కొందరికి మంత్రివర్గంలోస్థానంకల్పించాలి. ఈ పార్టీ ఫిరాయింపు, దగాకోరు శాసన సభ్యులను మంత్రివర్గంలో చేర్చుకోరాదు. వీరంతా ఆనాడు ఇందిరా గాంధిని, ఇందిరా కాంగ్రెసుని విమర్శించి ఎన్నికైనవారు. మంత్రి పదవి కోసం కాదని, సుస్థిరమైన ఇందిరాకాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజలకు మేలు చేయగలదని అందువలనే మేము ఇందిరాకాంగ్రెసులో చేరుతున్నామని, పార్టీ ఫిరాయించినప్పుడు, ఈ పార్టీ ఫిరాయింపు శాసన సభ్యులు చెప్పుకున్నారు. వారికి మంత్రి వర్గంలో స్థానం కల్పించవలదని ఈలేఖ ద్వారా తెలుపుతున్నాను.

బజరంగ్‌లాల్, మామిడికుదురు, రాజోలు తాలూకా (తూ. గో.)

వర్షాభావం

ఆర్యా! గత 60 రోజులుగా నంది గామ తాలూకా గ్రామాలలో వర్షంలేని కారణంగా రైతులు వ్యవసాయకూలీలు పశువులు విపత్కర కాటక పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చినది.

గత 40 సంవత్సరములలో యీతరుణంలో ఇంతటి వర్షాభావం ఏర్పడలేదని, అనుభవజ్ఞులు తెలుపుచున్నారు. మెట వరి, మిర్చి, కందిపైర్లు పూర్తిగా మలమల మాడిపోయినాయి.

ముఖ్య ఆహార పంటయిన జొన్న, ముఖ్యఆదాయపు పంటయిన వర్జీనియా పొగాకు ఇంతవరకు వేయలేదు. వేసే బుతువు దాటిపోయినది. వచ్చికబయళ్లు పూర్తిగా ఎండిపోయినవి. పశువుల మేత మృగ్యమయినది.

అస్తవ్యస్తంగా అందిన నాగార్జున సాగర్ జలాలు ఆయకట్టు రైతులను, విపరీతమైన బాధలకు గురి చేసినాయి. కొందరు ఆయకట్టు రైతులు నాటు వేసిన తరువాత కనీసం ఒకసారైనా నీరు పెట్టటకు సాగరు జలాలు అందలేదు. దాదాపు య 1కి రు. 800 లు ఖర్చు చేసి నాటు వేసిన వరి పూర్తిగా ఎండిపోయినది.

1. ఈ తరుణంలో కూలీలకు కరువు పనుల ద్వారా జీవనం ఏర్పాటు చేయాలని,
2. పశుగ్రాసం యిప్పించాలని
3. రైతులకు త్వరలో తక్కావి బుణాలు యిప్పించి ఆదుకోవాలని
4. నాగార్జునసాగరు జలాలు రెండవ పంటకు నీరు యిప్పించి, రైతులకు, కూలీలకు, పశువులకు తిండి కల్పించాలని కోరుకొనుచున్నాను.

బి. ఎస్. జి. కృష్ణప్పయి, సర్పంచ్, బబ్బెళ్ళపాడు.

కవరుల కొరత

ఆర్యా, ఇటీవల ఖమ్మం పోస్టాఫీసులో కవర్ల కొరత మరీ ఎక్కువైంది కొందరులకి కవర్లు అడగగానే లేవనిఅంటున్నారు. కవర్ల ధర పెట్టెంబరు నుండి 30 పైసల నుండి 35 పైసలకు పెంచేశారు. కవర్లు దొరకక పోవడం వలన, బుక్ షాపులకు వెళ్లి 10 పైసల కవరు కొని, దానికి 35 పైసల పోస్టులిస్టాంపు అతికించవలసి వస్తున్నది మొత్తం ఒక కవరుకు 45 పైసలు పెట్టించటం వస్తున్నది. 35 పైసలు భరించడము సామాన్యుడికి భారమైతే, అదనంగా 10 పైసలు పెట్టి కవరు కొనవలసి రావడం విచారకర.

కనీసం పెంచిన ధరకైనా (0—35) కవర్లను ముద్రించి వెంటనే పోస్టాఫీసులో పంపిణీ చేయవలసిందిగా మనవి

జాస్మిన్, క్రీసెంట్, ఖమ్మం 507001

ఇరుకు వంతెన ఎందుకు?

ఆర్యా, ఆర్మూరు నుండి నిజామాబాద్ వైపుకుంపోయే త్రోవలో నిజాంసాగర్ కెనాల్‌పై ఒక బస్సుకు మాత్రమే సరిపోయే ఇరుకు వంతెన ఉంది. ఇది బస్సు వచ్చినప్పుడు ప్రక్కకు ఉన్న వాహనాలు ప్రజలు సైకిలు బండ్లు ఆగిపోవడం జరుగుతుంది. ఇది ఇరుకుగా ఉండడం వల ప్రక్కనుండి ఏ వాహనం పోరాదు. ఆర్మూర్ పట్టణం అయినా ఇది ఇరుకుగా ఉండిపోవడం సిగ్గుచేటు కాదా!

జి. నరహరి, వన్నెల్ (నిజామాబాదు)

తెలుగు దేశంలో శిల్పులు లేరా?

ఆర్యా, వేల సంవత్సరాలనాడు ప్రపంచానికి శిల్పకళలో నెలుగుజాపినవారు తెలుగువారు. అందుకు నిదర్శనం అమరావతి శిల్పం.

ఈనాడు తెలుగు శిల్పులు లేరా? ఆంధ్రప్రదేశ్ ఆస్థాన శిల్పి తమిళనాడుగుటకు కారణమేమిటి? లక్షలు ఖర్చుచేసి అమరావతి గుడి గోపురాలపై తమిళ శిల్పులచే తమిళ బొమ్మలు వేయించుటకు కారణమేమిటి? విజయవాడలో కృష్ణవేణి బొమ్మను కంచిలో చెక్కినారా? ఆ శిల్పంలో తెలుగుదనమున్నదా? ఆంధ్రప్రభుత్వము, నిపుణులైన తెలుగు శిల్పులను పోషించి తెలుగుదనమును పెంచవలెనని కోరుచున్నాము.

మారెళ్ల సుబ్బారావు, తెలుగు ప్రజా సమితి, మునిసిపల్ క్వార్టర్సు, విజయవాడ

మనవి

ఆర్యా, అనేక సంవత్సరాలుగా దుర్గా ఘాట్ రేవులో క్షౌరవృత్తిదారులు వృత్తి చేస్తూ జీవిస్తున్నారు. వర్షములకు, ఎండలకు ఎటువంటి రక్షణ లేక బాధపడుతూ పనిచేస్తున్నారు. పాతిచాలని ఆదాయాలతో జీవితములు దుర్భరముగా ఉన్న పరిస్థితులలో మూలిగే నక్క మీద తాటికాయ పడినట్టుగా దేశములో ఏర్పడ్డ వరదల రేవులలోలేని పద్ధతులను ఆకస్మికంగా విజయవాడ కనకదుర్గ గుడి నిర్వహణాధికారిగారు మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీవారు పాట ప్రవేశపెట్టడం చాల అన్యాయం. కనుక ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖవారు, మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్యగారు పాట ప్రవేశాన్ని రద్దుపరచి విజయవాడ దుర్గాఘాట్ స్నానాల రేవులో పనిచేస్తున్న క్షౌర వృత్తిదారకు న్యాయం చేయగలరని ఆశిస్తున్నాము.

పరిమెళ్ల రాము, విజయవాడ పట్టణ సంఘ కార్యదర్శి, విజయవాడ దుర్గాఘాట్ పట్టణ క్షౌర వృత్తిదారుల సంఘం విజయవాడ.

మనసినిమాలు

డబ్బున్నవారే దొరుకుతారు

(రుబీల బహుమతిపొందిన రచన)

చిన్న పిల్లలు తప్పిపోతే నాళ్లు ఖచ్చితంగా ఏ పిల్లలులేని వారికిగాని, దత్తత్య వంతులకు గాని దొరుకుతారు. నిజ జీవితంలో అలా జరగవు ఎందుకని ?

(గంధి చెంచయ్య, చీరాల.

అరణ్యకాండ

యామిజాల పద్మనాభస్వామి

72 వ సర్గ

ఏవముక్తాతు తపస్వికా
కబంధేన నరేశ్వరే
గిరి ప్రదరమా సాద్య
పావకం నిసర్జతుః 1

కబంధుడలాగనగానే ఆ వీర రాజకుమారులు కొండదగ్గర ఉన్న ఒక పెద్ద గోతిలోకి ఆ కళేబరమును చేర్చి నిప్పంటించారు.

లక్ష్మణస్తు మహోల్కాభిః
జ్వలితాభిస్సమంతతః
చితామాదీపయామాస
సా ప్రజజ్వాల సర్వతః 2

లక్ష్మణుడు పెనుమంటలు లేచేలాగున చితిని మండించాడు. అది ఆ చుట్టుప్రక్కల అంతటా వెలుగులుచిమ్ముతూ మండనారంభించింది.

తచ్ఛరీరం కబంధస్య
ఘృతపిండోపమం మహత్
వేదపీ పచ్యమానస్య
మందం దహతి పావకః 3

కబంధుని కళేబరం కొవ్వుతో సహపక్వమై పెద్దనేతిముద్దలాగా మెల్లమెల్లగా కాలిపోయింది ఆ మంటలలో.

స విధూయ చితామాతు
విధూమోగ్నిరివోత్థితః
అరజే వాసిసో బిభ్రత్ మాలాం
దివ్యాం మహాబలః 4

అంతే! కబంధుని కళేబరం పూర్తిగా చితా జ్వాలల్లో భస్మమైపోయింది. అంతలో ఆ మంటలను అటూ ఇటూ ఎగజిమ్ముతూ దానిలోంచి ఒక దివ్య పురుషుడు బయటికి వచ్చాడు. దివ్య మాలాధరుడు. ఆ కిట్టినబట్టలు మాయమైనవి. ఏదో అద్భుతమైన తళతళ, ఆ పురుషుడు మహాబలిష్ఠుడు పొగ లేని అగ్నిలాగ దగదగలాడుతూన్నాడు.

తతస్తతాయా వేగేన
భాస్వరో విమలాంబరః
ఉత్పపాతాశు సంహృష్టః
సర్వ ప్రత్యంగ భూషణః 5

మంటలు కూడా మరీ వేగముగా ఎగురుతూన్నాయి. వాటిలోంచి అంత కన్నూ వేగముగా పైకి ఎగిరాడాతడు. ఆ పొడవునున్నకూడా రకరకాల రత్నాల తొడవులు. ధవళాంబరాలు. దివ్యమాలికలు. ఆనందంగా ఉన్నాడు.

(సశేషం)

గీత కార్మికుల హెచ్చరిక

హైదరాబాదు, అక్టోబరు 27:

నవంబరు 10లోగా తమ కోర్కెలను పరిష్కరించకపోతే ప్రత్యక్ష చర్యకు పూనుకొనాలని ఆంధ్రప్రదేశ్‌కల్లుగీత పారిశ్రామికుల యూనియన్ నిర్ణయించింది. ఈ విషయాన్ని యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. యాదయ్య గౌడ్ ఒక పత్రికాప్రకటనలో తెలిపారు.

నెలకు కనీస వేతనం రు. 450 ఇవ్వాలని గీత పనివారలకు నెలవారి వేతనం రు 450 నెలలో నాలుగు రోజులు పూర్తిజీతంతో ఇవ్వాలని గీత కార్మికులు కోరుతున్నారు.

బందిపోటు దొంగల బెడదపై ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 27:

ఇటీవల కాలంలో ఉత్తర హిందూస్థానంలో బందిపోటుల విజృంభణ అధికమై దోపిడీలు, హత్యలు కొక అదుపులేకుండా పోవడంతో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రులు నవంబర్ నాలుగవ తేదీన ఇక్కడ సమావేశమవుతున్నారు.

ఈ సమావేశంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ్ పహాడియా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ అర్జున్ సింగ్ పాల్గొంటున్నారు.

ఈ మూడు రాష్ట్రాలు సరిహద్దులు కలవడం వలన ఒక రాష్ట్రంలో నేరాలుచేసిన వ్యక్తి మరో రాష్ట్రంలో శరణుకోరడం ఈ రకమైన పద్ధతిలో రాష్ట్రాల శాంతి భద్రతలకు భంగం కలుగుతోందని, ప్రజా జీవనం అల్లకల్లోలమవుతోందని, ఈ మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు చివరకు ఈ సమస్యను పరిష్కరించడానికి ఒక సమావేశం ఏర్పాటు చేశారు.

గత కొద్ది రోజులుగా ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ కారణంగా ఇప్పుడు రాష్ట్రంలో దొంగల బెడద, ఇంకా ఇతర నేరాల సంఖ్య తగ్గిందని రాజస్థాన్ ముఖ్యమంత్రి ఇక్కడ తెలిపారు.

తరుణోపాయం

(ఈకింది 'మా వూరి సమస్య' పంపిన వారందరికీ ఒక్కొలోజలపాటు: ఆంధ్రపత్రికి పంపుతాము. సౌకర్యాన్నిబట్టి విజయనాడ—హైదరాబాదు ఎడిషన్‌లో ఏదోఒకటి వస్తుంది. తరువాయి పోస్టు ఆర్డర్లపై మాత్రమే ప్రచురిస్తాము.)

జాంజరం పల్లి

మూపూరికి పంచాయతీ ఆఫీసు లేదు.

ఎస్. బాలచంద్ర (వి. ఎం.) జాంజరం పల్లి, రాయదుర్గం తాలూకా, (అనంతపురం)

ముకుందపురం

మాపూరికి ఆర్. టి. సి. బస్‌లు వస్తాయి కాని వేళలు పాటించవు.

జి. లింగారెడ్డి, ముకుందపురం, ఎర్రగుంటల పోస్టు, వయా గార్లదిన్నె, (అనంతపురం) 515001

అంగడి రాయచూరు

మాపూరికి బస్‌లు సరయిన వేళలకి రావు.

జి. లక్ష్మీనరసింహారెడ్డి, అంగడి రాయచూరు, వయా రావర్‌పల్లి, కోడంగల్ తాలూకా, (మ.న.)

గీత కార్మికుల సమస్యలు

కూడిన సెలవు దినాలు ప్రకటించాలని జంటనగరాలలోని కల్లుదుకాణాలలో నెలవారి వేతనాలు చెల్లించాలని, గ్రామాలలోని గీత పనివారలకు నెలవారి వేతనం రు 450 కు కూడిన సెలవు దినాలు ప్రకటించాలని కోరుతున్నారు.

మదరాసులో దసరా సంగీతోత్సవాలు

మద్రాసు, అక్టోబరు 27:

మద్రాసు సిటిజన్స్ కమిటీ పేరిట శ్రీ టి. వి. కె. శాస్త్రి యిటీవల జరుపుతున్న కార్యక్రమాలలో మరొక చక్కటి భక్తి, రక్తి దాయకమైన ఉత్సవం యీనెల 17 న శంకర్‌దాస్ ఆడిటోరియంలో జరిగింది. దసరా సంగీతోత్సవాలుగా ఏర్పాటు చేయబడిన యీ కార్యక్రమం సాయంత్రం 4.30 గంటలకు మొదలైంది.

సభా ప్రారంభంలో శ్రీ టి. వి. కె. శాస్త్రి స్వాగతం పలికారు. ఘంటసాల సోదరులు కుమారి పద్మతో కనకదుర్గ సుప్రభాత పఠనం సభకొక దివ్యత్వాన్ని, పవిత్రతను కలిగించాయి. నిలవెత్తు కనక దుర్గమూర్తి కన్నుల పండుగ చేస్తుంటే మంగళ వాద్యాలు, వేదఘోషలు విని పిస్తుంటే డా. భానుమతి రామకృష్ణ జ్యోతి వెలిగించి యీ ఉత్సవాలను ప్రారంభించారు.

శ్రీమతి ప్రమానాంబ వోబులెడ్డి సభా స్థలిలోని ముత్తయిదువులందరికీ పసుపు కుంకుమలు, గాజుల జతలు బహూకరించారు.

ప్రముఖ సంగీత విమర్శకులు శ్రీ ఎస్.ఎం. నారాయణన్, తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసులు శ్రీమతి మల్లాది కృష్ణస్వామి భక్తి గీతాలు కర్ణాటక రీతుల్లో పాడి ఆనందింపజేశారు.

ప్రముఖ సంగీత దర్శకులు శ్రీ తాతినేని చలపతిరావు సారధ్యంలో శ్రీమతి విజయలక్ష్మి శర్మ, కుమారి పుష్పలత, ఆనంద్, జయజేజ్, వింజమూరి కృష్ణమూర్తి మొదలగు వారు ఒక గంటసేపు జానపద భక్తిగీతాలు పాడి ఉల్లాసాన్ని కలిగించారు.

శ్రీమతి జానకి స్వయంగా వ్రాసుకుని, సంగీత రీతులు కూర్చుకుని పాడి రంజింపచేసింది. బాలకృష్ణప్రసాద్ పాడిన తర్వాత కుమారి నృత్యనృత్య ప్రదర్శన జరిగింది. ఈ అందాల సుందరి తమిళనాడు ప్రభుత్వ నర్తకి, సాయిదాసన్, విజయసార్టి భజనలు ప్రేక్షకులను ఉత్తేజితులను చేసాయి. ఆపై జరిగిన దుర్గా పూజ. మరింత గొప్ప ఆకర్షణ. కళాకారులు, నిర్వాహకులు అందరూ వేదికపై ఆశీనులై దేవికి మందారపూలతో కుంకుమార్చనలతో పూజలు చేసారు.

అనాటి కార్యక్రమాన్ని చక్కగా వ్యాఖ్యానించి వివరించిన శ్రీమతి చంద్రిఘట్ అందరి ప్రశంసలు పొందగలిగారు. కుమారి సైలజ తన గానంతో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది.

దినఫలం

28-10-80 మంగళవారం

శ సం 1902—కార్తీకం 6

మేషం : ఉత్తర ప్రత్యుత్తరాలవలన అనేక విషయాలు తెలిసికోగలరు. ఆచరణ యోగ్యమైనవానిని ఆచరించండి. ముఖ్యుల మాటల ఆదరించండి. అధికారుల కనిపెట్టి ఉండండి. లబ్ధిగలదినమే. రాజకీయంగా బాగుండేదినం.

వృషభం : క్రీడా రంగావకాశాలుండగలవని చెప్పదగినదినం. రాజకీయంగా చాలమందికి సదవకాశాలు లభించగలవు. అధిక వ్యయం చేయవలసి ఉంటుంది. ఆలోచించి చేయండి.

మిథునం : అభీష్ట కార్

జంటనగరాలలో 15 శాతంబోగస్ కార్డులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 27 : జంటనగరాలలో బోగస్ రేషన్ కార్డులు లేకుండా కట్టుదిట్టాలు చేస్తామని జంటనగరాల ప్రధాన రేషనింగ్ అధికారి శ్రీ పి. ఎస్. వెంకటేశం చెప్పారు. జంటనగరాలలో 4,60,000 రేషన్ కార్డులు వున్నాయని, వీటిలో 15 శాతం దొంగ కార్డులని ఆయన తెలిపారు. సోమవారంనాడు ఆయన తమ కార్యాలయంలో విలేఖరులకు రేషనింగ్ వ్యవస్థ పని తీరు వివరించారు.

జంటనగరాలలో గత జనవరి నుంచి 50 వేల కొత్త కార్డులు జారీ చేశామని ఆయన చెప్పారు. మరో 20 వేల దరఖాస్తులు పరిశీలించే, తనిఖీ తర్వాత కార్డులు ఇవ్వనలసి వుందని ఆయన చెప్పారు.

నగరాన్ని తొమ్మిది సంపేణి మండలాలుగా విభజించామని, ఒక్కో మండలానికి ఒక సహాయ సరఫరాల అధికారి బాధ్యుడుగా వుంటారని శ్రీ వెంకటేశం వివరించారు. ఒక్కో మండలంలో పదిమంది ఇన్స్పెక్టర్లు వుంటారని, ప్రతి ఇన్స్పెక్టర్ రోజుకు నలభైమంది చొప్పున దుకాణాలు తనిఖీ చేస్తారని ఆయన అన్నారు.

నగరంలో 618 చౌకధరల దుకాణాలు వున్నాయి. చౌక దుకాణాలలో సహా కిరోసిన్ విక్రయ కేంద్రాలు 1450 వున్నాయి. జంటనగరాలలో కిరోసిన్ డీలర్ షాపులు సంస్థలు 35 వున్నాయి. ఇవి నాలుగు కంపెనీల నుంచి కిరోసిన్ తీసుకొని 1450 మంది డీలర్ కు సంపిణీ చేస్తాయి.

జంటనగరాల్లో సంపిణీకి నెలకు 5250 కిలో లీటర్ల కిరోసిన్, 1619 టన్నుల పక్కెర, 8 వేల టన్నుల బియ్యం, 3 వేల టన్నుల గోధుమ, 552 టన్నుల పామోలిన్ నూనె తమకు లభిస్తుందని ఆయన చెప్పారు. ఇవి సక్రమంగా సంపిణీ చేయడానికి చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు.

సీ రేషనింగ్ ఆఫీసర్ తాము చెప్పినవి సంతృప్తి ముగించిన వెంటనే విలేఖరులు అయినా సరే ఇతర విధంగా ప్రజల దృష్టి మరల్చి వూపిరి సల్పని విధంగా ప్రశ్నల వర్షం కురిపించారు. రేషనింగ్ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలు రేషనింగ్ ఇన్స్పెక్టర్ దురుసు ప్రవర్తన ఆయన దృష్టికి తెచ్చారు.

నల్లేపల్లి ప్రాంతంలో ఇద్దరు ఇన్స్పెక్టర్లు ఒక్కో డీలర్ కు 211 కార్డులు పంపిణీ చేసి, పక్కెర, కిరోసిన్ సరఫరా గురించి ఎట్టి ఫిర్యాదులు రాలేదని ఆయన చెప్పారు. అంతా సక్రమంగా నడుస్తుంటే భావం కలిగించే ఈ ప్రకటనకు విరుద్ధమైన ప్రకటన కూడా ఆయనే చేశారు. జంటనగరాలలో అక్రమాలకు పాల్పడిన నాలుగు డీలర్ల దుకాణాలపై 276 కేసులు నమోదు చేశామని చెప్పారు. వీటిలో 17 దుకాణాల లైసెన్సులు రద్దు చేశామని, తక్కిన వాటిని స్వల్పంగా శిక్షించామని ఆయన చెప్పారు. కిరోసిన్ డీలర్లు 109 మంది అక్రమాలకు పాల్పడినట్లు తనిఖీలో తెలిందని, 10 మంది పర్మిట్లు రద్దు చేశామని ఆయన చెప్పారు.

ఒక చోట అక్రమాలు జరుగుతున్నాయి. లక్షలు సంపాదించామని చెబుతూ, మరో చోట అంతా సక్రమంగా ఉన్నట్లు సర్టిఫికెట్లు దిద్దుతున్నారని, ఈ ప్రకటనలు పరస్పర విరుద్ధంగా వున్నాయని విలేఖరులు అడిగగా, విస్తృతంగా పర్యే జరిపించాలని ఆయన అన్నారు.

అధికారులు తనిఖీ సందర్భంగా దరఖాస్తు దారులతో దురుసుగా, మొరటుగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదు చేయగా, అలాంటి పెండింగ్‌లోవున్న 20వేల దరఖాస్తుదారులకు తనిఖీ లేకుండానే కార్డులు ఇవ్వమంటారు. ఇంత ఫిర్యాదే వుండదు గదా! అని ఆయన అలిగినట్లుగా సమాధానం చెప్పారు. తనిఖీ వుండవలసిందేనని, అయితే రేషనింగ్ ఇన్స్పెక్టర్లకు మర్యాద నేర్పాలని విలేఖరులు సూచించగా ఆయన అంగీకరించారు.



తాడిపత్రి బ్రాంచి కాల్వ 7 వ చిన్నకాల్వద్వారా నీటిని విడుదలచేసిన సందర్భంగా తక్కెళ్లపల్లిలో జరిగిన బహిరంగ సభలో కలెక్టరు శ్రీ టి. కె. దివాన్ ఇతరుల సమక్షంలో ప్రసంగిస్తున్న దృశ్యం. శ్రీ సెబాస్టియన్‌రాజు, శ్రీ డి. వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఎ.), ఆయకట్టు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు నిర్వహణాధికారి శ్రీ రామారావు, తుంగభద్ర ప్రాజెక్టు దిగువకాల్వ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ జి. రామస్వామికూడా చిత్రంలో వున్నారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, అక్టోబరు 27:

హైదరాబాదు మార్కెట్‌లో నిన్న ధరలు ఈ విధంగా ఉన్నాయి:

బియ్యం క్వింటాలు.		
సాంబారు-(కొత్త)2వరకం	రు.	215.00
,,(పాత)1వ రకం	రు.	250.00
జొన్నలు : -		
పచ్చని	రు.	93.00
తెల్లని	రు.	146.00
మొక్కజొన్న (లోకల్	రు.	105.00
రాగులు	రు.	100.00
సజ్జలు	రు.	93.00
గోధుమ బన్సీ	రు.	220.00
నర్పతి	రు.	195.00
పెసలు	రు.	480.00
ఉలవలు	రు.	125.00
పెసలు	రు.	360.00
ఆముదాలు	రు.	245.00
మిర్చి మేలురకం	రు.	570.00
పొట్టిరకం	రు.	440.00
పసుపుకొమ్ములుంపొట్టిరకం	రు.	310.00
పొడుగు రకం	రు.	170.00
ఉల్లిపాయలు	రు.	80.00
ధనియాలు	రు.	410.00
చింతపండు	రు.	850.00
బెల్లం—అనకాపల్లి రకం	రు.	500.00
మెటక్ రకం	రు.	420.00
మీరాలు మండి		
ఆలుగడ్డలు	రు.	21.50
టమాటోలు	రు.	22.50
బెండకాయలు	రు.	22.50
వంకాయలు	రు.	22.00
పచ్చిమిర్చి	రు.	13.00
హిస్సాంగంజి మోండా మార్కెట్		
ఆలుగడ్డలు	రు.	19.50
టమోటోలు	రు.	19.50
బెండకాయలు	రు.	28.00
పచ్చిమిర్చి	రు.	25.00
అరటిపళ్ళపచ్చని గెల	రు.	18.00
ఆపిల్ 100 కి		
రాయల్ డెలిషియస్	రు.	90.00
సపోటా	రు.	50.00
సబ్జి మండి :		
టమోటాలు	రు.	28.00
బెండకాయలు	రు.	17.50
వంకాయలు	రు.	22.00
పచ్చిమిర్చి	రు.	11.00

రక్షణ శాఖకు కేబినెట్ మంత్రి వుండడు: ప్రధాని

న్యూఢిల్లీ, అక్టోబరు 27:

తాము చూస్తున్న రక్షణశాఖకు కేబినెట్ హోదా మంత్రిని నియమించదలచలేదని ప్రధాని శ్రీమతి గాంధి నేడు చెప్పారు.

రక్షణశాఖకు కేబినెట్ హోదా మంత్రి నియమితులవుతారా? అని ఒక విలేకరి అడుగగా, "రక్షణ మంత్రిని నియమించదలచుకోలేదు. అలాంటి ఉద్దేశ్యమూ లేదు" అని ఆమె విలేకరులకు చెప్పారు.

రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ పి. పి. ఎస్. సింగ్ తన పనిని చేయలేక పోతున్నందున ఆయన్ను విజ్ఞాన సాంకేతికశాఖకు మార్చారా? అని అడుగగా, "లేదు, ఇతర శాఖలలో కూడా మాకు ఎవరో ఒకరు అవసరమయ్యారు. ఏమైనప్పటికీ, ప్రధానికానీ, మరొకరికానీ కొత్తవారు ఎవరైనాసరే మంత్రులను తీసుకోవడానికి వ్యవధి సడుతుంది" అని ప్రధాని అన్నారు.

త్రిపాటీ డిల్లీకి రాగానే నిర్ణయం

రైల్వేల మంత్రి శ్రీ కమలాపతి త్రిపాటి పంపిన రాజీనామా లేఖ విషయమై ఏమి చేయదలచినదీ సూచనగా చెప్పడానికి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిరాకరించారు. విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ త్రిపాటి దక్షిణాది రాష్ట్రాల పర్యటన నుంచి తిరిగి రాగానే దానిని గురించి ఆలోచిస్తామని చెప్పారు.

రైల్వేల నిర్వహణపై తాము ఇదివరలో వెలిబుచ్చిన అభిప్రాయాలు మంత్రి సామర్థ్యం గురించి చెప్పినవి కావని ఆమె స్పష్టం చేశారు. రైల్వేలకు సంబంధించి చాలా అధ్వాన్న పరిస్థితి ఆయన ఆ బాధ్యత తీసుకోవడానికి ముందు ఏర్పడి వుందని కనుక ఆయన గురించి తాము ఏమీ విమర్శించలేదని అన్నారు. ఇంకా అనేక విషయాలు తమ దృష్టికి వచ్చాయని అయినా రైల్వేల విషయమై పెద్దఎత్తున కృషి జరుగవలసి వుందని వివరించారు.

రైల్వేమంత్రి ప్రస్తుతం ఇక్కడ లేరు. సైప్రస్ అధ్యక్షుని భారత్ సందర్శన గురించి నేను హాజరవడిగా కొన్ని కార్యక్రమాలలో నిమగ్నమై వున్నాను. సైగా శ్రీత్రిపాటి దక్షిణాది పర్యటనలో వున్నారు అన్నారు.

అయితే శ్రీ త్రిపాటీ రాజీనామా చేయనిస్తారా? అని పత్రికలకు "నాకు తెలియదు అని జవాబిచ్చారు. పోనీ వేరే శాఖయినా ఇస్తారా లేక శాఖ లేని మంత్రిగా వుంచుతారా? అని అడగగా "చూద్దాం. కాస్త ఒర్పు వహించండి అన్నారు.

మారిషస్‌కు డీగోగార్సియా వప్పగించాలి : రాంగులాం

న్యూఢిల్లీ, అక్టోబరు 27:

హిందూ మహాసముద్రంలోని డీగోగార్సియా దీవిని తిరిగి మారిషస్‌కు వప్పగించడానికి వీలుగా బ్రిటన్, అమెరికాలు తమతో చర్చలు ప్రారంభించాలని ఆదేశం ప్రధాన మంత్రి శ్రీ శివసాగర్ రాంగులాం సూచించారు. అగ్రరాజ్యాల చేతులలో కీలుబొమ్మలుగా తమను తయారు చేయరాదని చెప్పారు.

వారంరోజులు పాటు భారత్ సందర్శనకై శ్రీ రాంగులాం వచ్చారు. విమానాశ్రయంవద్ద విలేఖరులతో మాట్లాడుతూ బ్రిటిష్ హిందూమహాసముద్ర ప్రాంతం అంటూ లేదని స్పష్టం చేశారు. అందులో కలుపబడిన కొన్ని పెచెల్లిస్‌కు తిరిగి ఇవ్వడమే విషయం గుర్తు చేశారు. ఈ దీవిపై మారిషస్ అధికారాన్ని బ్రిటన్ గుర్తించిందన్నారు. డీగోగార్సియా విషయమై శ్రీమతి గాంధి ఎల్లప్పుడూ మారిషస్ వైపునే కృషి చేయడానికి వీలుగా ఇంకా గొప్ప దేశం కావాలని ఆకాంక్షించారు.

శ్రీమతిగాంధి స్వాగతం చెప్పుతూ శ్రీ రాంగులాం భారత్‌కు అప్తమిత్రులని వర్ణించారు శ్రీమతి గాంధి సన్నిహితమైత్రి బంధాలపై మాత్రమేగాక ఒకే విధమయిన అభిప్రాయాలు, సూత్రాలవల్ల విశ్వాసం ఆధారంగా రెండు దేశాల స్నేహం ఆధారపడి వుంటుందన్నారు. పరస్పరం ప్రయోజనం, ప్రపంచ ప్రాముఖ్యంగల పెక్కు విషయాలపై చర్చకు శ్రీ శివసాగర్ రాక ఒక అవకాశాన్నిస్తున్నదన్నారు.

శాఖలోను సంప్రదిస్తున్నామని తెలిపారు. ఎక్కడ ఎప్పుడు అవకాశం లభించినా తాము దీనిని గురించి ప్రస్తావించగలమని చెప్పారు.

శ్రీ రాంగులాం, శ్రీమతి గాంధి రెండు దేశాల మైత్రి బంధాలు గురించి మాట్లాడారు. శ్రీ సంజయ్‌గాంధి విషాద మరణం తమను కలచి వేసిందని శ్రీ రాంగులాంచెప్పారు. అయినా భగవంతుడు అందరినిమించిన శక్తిసంపన్నుడని, మహాత్మాగాంధి చెప్పినట్లు మనకు వప్పగించబడిన పనిలో సుఖశాంతులు ఒదార్పు పొందవలసి వుందని అన్నారు.

"శ్రీమతి గాంధి చాలా సాహసం గల వ్యక్తి, ఒక గొప్ప మహిళ" అని వర్ణించారు. ప్రజాస్వామిక ప్రపంచంలో అందరి మెప్పును ఆమె పొందగలిగారని తెలిపారు. భారత్, మారిషస్‌లు సన్నిహితంగా వున్నాయని, శాంతి, సుస్థిరత, సౌభాగ్యాల కోసం భారత్ కృషి చేయడానికి వీలుగా ఇంకా గొప్ప దేశం కావాలని ఆకాంక్షించారు.

దుక్క ఇనుము ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 27:

ఈ ఏడాది సెప్టెంబరులో అంతమైన ఆరునెలల కాలంలోనూ భిలాయ్, దుర్గాపూర్, బొకారో, భారత ఇనుము— ఉక్కు కంపెనీలలో అమ్మకం దుక్క ఇనుము ఉత్పత్తి 71.75 శాతం పెరిగింది. గత ఏడాది ఇదే కాలంలో జరిగిన ఉత్పత్తి 4.14 లక్షల టన్నులు కాగా, ఇప్పటి ఉత్పత్తి 7.11 లక్షల టన్నులు

నిరాహారదీక్షలు : ఈనాడు యాజమాన్యం ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 27:

ఈనాడు కార్యాలయం వద్ద నిరాహార దీక్ష జరుపుతున్నవారు ఈనాడు సిబ్బంది కాదని, యాజమాన్యం ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

నిరాహారదీక్ష జరుపుతున్నవారి కోర్కెలు సమంజసమైనవికావని, దవుర్జన్యానికి పాల్పడి పోలీసు కేసులకు గురైన సిబ్బందిని తిరిగి పనిలోకి తీసుకోవాలని, కోర్టు వివాదంలో వున్న వేజుబోర్డు వేతనాలను ఇవ్వాలని వీరు కోరుతున్నారని యాజమాన్యం తెలిపింది. సమంజసమైనవికాని కోర్కెలు తీర్చమంటూ ఆందోళన జరపడంలో అర్థం చేరాలు చేసినవారు తప్పించుకుపోయేలా చేయడమేనని యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నది

ఆక్రమిత కాశ్మీర్‌లో కుషాన్ చక్రవర్తి నాణేలు

ఇస్లామాబాద్, అక్టోబరు 27:

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో యిటీవల పాకిస్తాన్—జర్మన్ నిపుణుల బృందం జరిపిన పురావస్తు స్థవిశింలో కుషాన్ చక్రవర్తుల బొమ్మలున్న రెండు నాణెలు దొరికాయి.

చాలా పవిత్రమైనదిగా భావించబడుతున్న ఒక రాళ్లపై నున్నారు కుషాను చక్రవర్తుల పేర్లు, పలువురు గవర్నర్ల పేర్లు, విక్రమాదిత్యుని పేరు చెక్కబడినవి.

గుడివాడలో హోటళ్ల ధరల హెచ్చింపు

గుడివాడ, అక్టోబరు 27:

ప్రభుత్వంవారు హోటళ్ళలోని తినుబండారాల రేటు తగ్గిస్తామని ఆటుంటే, గుడివాడ పట్టణంలోని హోటళ్ళలోని తినుబండారాలు బటుముకు 10 పైసలు గత రెండు రోజులుంచి పెంచారు. యీ విషయం హోటళ్ల యాజమాన్యంవారిని విచారించగా చెట్నీ పప్పు, ఇతర వస్తువులు రూపాయినుండి రెండు రూపాయల వరకు పెరిగాయని, రేట్లు పెంచటం తప్పనిసరైందని అంటున్నారు

న్యాయ వ్యవస్థ సంక్షోభంలో పడింది: కృష్ణయ్యర్

మద్రాసు, అక్టోబరు 27 :

అసలు న్యాయ వ్యవస్థలోపై అధికారులంతా గ్రామీణ, పట్టణ సమాజాల లోపాలను గుర్తించని ఒకానొక వర్గానికి చెందినవారని, మరో వర్గం ప్రయోజనాలంటే వారికి అదేదోగా ఉంటుందని. అదే అసలు విషయమని ఆయన అన్నారు. ప్రస్తుత న్యాయ వ్యవస్థ సంక్షోభంలో పడిందని, కూలిపోయే దశలో ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కృష్ణయ్యర్ అన్నారు.

1950 జనవరి 26 న న్యాయ వ్యవస్థపై కల్పించుకున్న ఆశలు గత 30 ఏండ్లలో ఎన్నో విస్మయాలకు లోనైనాయని, సాంఘిక న్యాయం అనే లక్ష్యమే లోపించిపోతోందని, దానితోపాటే దాని గౌరవం, అధికారం పల్చబడుతోందని అన్నారు. ఇది జాతికే ప్రమాదం అన్నారు.

అత్యధిక మెజారిటీతో పార్లమెంటు ఆమోదించిన రాజ్యాంగ సవరణ కాగితాలమీదే, విప్లవాత్మకమైనవిగా కనిపిస్తున్నాయని, రాజ్యాంగం ప్రాతిపదిక సూత్రాలు, కొన్ని సవరణలు రాజ్యాంగ విహితమా కాదా అనే చర్చలు, తీర్పులు భారత రాజకీయ, ఆర్థిక, తదితర విషయాలకు సంబంధించిన నిజానిజాలను గుర్తించకపోతే ప్రయోజనం లేనివే కాగలవన్నారు.

న్యాయ వ్యవస్థ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు పెద్ద ప్రమాదాలు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు.

విచారణ సంఘాలు, న్యాయ విచారణలు పృథా అవుతున్నాయి. సుప్రీంకోర్టు, వ్రాత పూర్వకంగా తెలిపే అభిప్రాయాలు కూడా అధికారులు ఖాతరు చేయడం లేదు. దీని వల్ల కోర్టులే అవసరం పాటు అవుతున్నాయి.

లోక్‌పాల్ జడ్జీలు, అదనపు న్యాయమూర్తులు దేశ భవిష్యత్తు గురించిన భయంలో స్వతంత్రంగా వ్యవహరించలేక పోతున్నారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలో కొన్ని కార్మిక న్యాయస్థానాల జడ్జీలు రిటైరయిన వారి పదవీ కాలాన్ని ఏ రోజుకారోజు పొడిగిస్తూపోవడాన్ని ఆయన ఉదహరించారు.

న్యాయమూర్తుల బదిలీలు, ఇతరరాష్ట్రాల ప్రధాన న్యాయమూర్తులను దిగువమతి చేయడం లాంటి అధికారాలు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందన్నారు.

సిరిమావో-తాను

న్యూఢిల్లీ, అక్టోబరు 27 :

శ్రీలంక మాజీప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే పరిస్థితికి, తాను ప్రతిపక్షంలో వున్నప్పటి పరిస్థితికి శ్రీమతిగాంధి మధ్యే పోలిక చెప్పారు.

జనతా ప్రభుత్వం నన్ను, నాపార్టీని అణచి వేయడానికి చేయవలసిందంతా చేశారు. శ్రీలంకలో శ్రీమతి బండారునాయకే, ఆమె పార్టీ ఇప్పుడు అదే పరిస్థితిలో వున్నారు—అని అఖిలభారత న్యాయవాదుల సదస్సులో మాట్లాడుతూ ఆమె వ్యాఖ్యానించారు.

సంక్షేమం

మద్రాసు, అక్టోబరు 27:

లైంగిక వ్యాధుల నిరోధానికి ఒక సంఘం ఏర్పడింది. ఈ సంఘం పేరు భారత సెక్స్ వైద్య సంఘం. తమిళనాడు ఆరోగ్యమంత్రి డా. హెచ్. వి. హాండే ఈ సంఘాన్ని ప్రారంభించారు.

బస్సు ఛార్జీలు పెంచడం సమంజసమేనా?



1974 లో బస్సు చార్జీలు కిలో మీటరుకు 5 పైసలే. 1979 లో 6 పైసలయ్యింది. ధరలు ఆకాశాన్ని అంటుతుంటున్నప్పుడు బస్సు ఛార్జి పెంచకపోతే సంస్థ దివాళా తీయవుతుంది.

ఆలోచించండి! ఆర్. టి. సి. ప్రజా సంస్థ! సంస్థ భవిష్యత్తు నిర్ణయించవలసింది ప్రజలే!

(వార సంబంధ శాఖచే జారీచేయబడినది...)



శ్రీకాకుళం జిల్లాలోని సంకిలిదగ్గర నాగావళి నదిపై నిర్మించిన వంతెనకు ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం.

ప్రాథమిక విద్య ప్రణాళికా స్థాయి మార్పు: చవాన్ సూచన

బొంబాయి, అక్టోబరు 27:

దేశంలోని ప్రస్తుత ప్రాథమిక విద్యా ప్రణాళిక స్థాయిని మార్చే అవసరం ఉన్నట్లు కేంద్రం భావిస్తున్నదని అందుకు అనువైన పద్ధతిలో విద్యావేత్తల సంఘాన్ని ఒక దానిని ఏర్పాటు చేయనున్నదని ఈ సంఘం తన పూర్తి నివేదికను మూడు నెలల లోపల కేంద్రానికి సమర్పిస్తుందని కేంద్రవిద్యామంత్రి శ్రీశంకర రావుబి. చవాన్ యిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

నిరుద్యోగ సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే టట్టూ, సమాజం ఉన్నతి చెందే టట్టూ ఈ విద్యా విధానంలో మార్పురావాలని ఆయన వ్యక్తం చేశారు.

విద్యా విధానాలలోని మార్పులను బలవంతంగా రాష్ట్ర ప్రభుత్వాలమీద రుద్దాలని కేంద్రం ఆలోచించడంలేదని ఈ ప్రణాళికలోని మార్పులు చేర్పులూ జరపడంలో అలస్యం అవుతున్నమాట నిజమేనని ఆయన అంగీకరించారు.

రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం ఆలోచనా సరళిని అర్థం చేసుకునేందుకు తాము పూర్తి ప్రయత్నాలు చేస్తామని, అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు తమ పట్టుదలలోనే ఉంటే రాజ్యాంగం అధికారాలను ఉపయోగించి కేంద్ర విద్యావిధానాలను అమలులో పెట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

10+2+3 విద్యావిధానం లక్ష్యం నిరుద్యోగాన్ని తొలగించడమేనని కానీ అది సమర్థవంతమైన పద్ధతిలో అమలుకాకపోతే ఏర్పడ్డ పరిస్థితి మరింత దిగజారిపోతుందని ఆయన అన్నారు.

విద్యావిధానంలో గుణాత్మక వికాసానికి కేంద్రం ప్రాధాన్యం ఇస్తుందనివిద్యా మంత్రి స్పష్టీకరించారు.

నిర్బంధ విద్యావిధానం క్రింద సమాజంలో ఉపేక్షింపబడిన వర్గాలవారిని విద్యావంతులుగా చేయడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్టు శ్రీ చవాన్ చెప్పారు.

క్రైస్తవ మిషనరీలు విద్యారంగంలో చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. (హి. వ.)

రష్యా ఉపప్రధాని పదవీ విరమణ

మాస్కో, అక్టోబరు 27:

రష్యా ఉపప్రధానులలో ఒకరైన కిరిలెంకో (71) పదవీ విరమణ చేశారు. ఆయన అర్థిక వ్యవహారాలు చూచేవారు.

వారి స్థానంలో కమ్యూనికేషన్ల మంత్రి శ్రీనికొలాయ్ టిఖనోవ్ (51) నియమింపబడ్డారు. 11 మంది ఉపప్రధానులలో ఒకరుగా టిఖనోవ్ ప్రమోషన్ ఉన్నత పదవులలోకి యువతరాన్ని తీసుకు రావాలనే క్రెమ్లిన్ ఉద్దేశాన్ని సూచిస్తోంది.

భూపేష్‌గుప్త వివరణ

పరిమిత లక్ష్యాలకోసమే 6 ప్రతిపక్షాల ఐక్యత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 27:

ప్రజా సమస్యలపై ఆందోళన సాగించేందుకు కొన్ని పరిమిత ప్రయోజనాలకోసం జాతీయ స్థాయిలో ఆరు ప్రతిపక్షాలు ఒక అవగాహనకు వచ్చాయని ఇది రాజకీయ ప్రయోజనం గాని ఎన్నికల ప్రయోజనం కాదని, రాజ్యసభ సభ్యుడు సి.పి.ఐ. కేంద్ర సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త పేర్కొన్నారు.

ప్రెస్ క్లబ్ సమావేశంలో శనివారం ఉదయం మాట్లాడుతూ ఉభయ కమ్యూనిస్టు పార్టీలమధ్య అభిప్రాయభేదాలు కొనసాగుతూనే ఉన్నాయని ఆయన అన్నారు.

వామపక్షాలు తామై ఒక్కటిగా అన్ని వ్యవహారాలను చక్కబరచజాలవని, అందువల్లనే వామపక్ష ప్రజాస్వామ్య శక్తుల ఐక్యత అవసరమవుతున్నదని ఆయన అన్నారు.

పాలకపక్షం సాగిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఎదిరించేందుకు జన బాహుళ్యాన్ని సమీకరించేందుకు తమ పార్టీ కృషి కొనసాగిస్తున్నదని, ఈ విషయంలో ఆరు ప్రతిపక్షాలమధ్య అవగాహన ఏర్పడిందని ఆయన చెప్పారు.

ఇటీవలి ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) పార్టీ చేసిన హామీలకు అనుకూలంగా ప్రజలు వోటు చేశారని, అయితే పాలకపక్షం వాటిని వమ్ము చేసిందని, సాంఘిక ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిల్లి చేసిందని శ్రీ గుప్త విమర్శించారు.

పెరుగుతున్న ధరవరలు పౌర హక్కులకు వాటిల్లుతున్న హానిలకు వ్యతిరేకంగా జన బాహుళ్యం అసంతృప్తి చెందిఉన్నారని, దానిని తక్కువగా అంచనా వేయరాదని ఆయన అన్నారు.

జాతీయ భద్రతా ఆర్డినెన్సును ప్రస్తావిస్తూ, దానికి చట్టాన్ని చేయగల హక్కు పాలకపక్షానికి లేదని, దానిని పార్లమెంటులో ప్రతిపక్షాలు ప్రతిఘటిస్తాయని ఆయన అన్నారు.

కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, భారత విదేశాంగ విధానాన్ని ఆయన సమర్థించారు.

కంపూచియా, ఆఫ్ఘనిస్తాన్ వ్యవహారాల్లో భారత విధానం సామ్రాజ్యవాదులపట్ల భారత్ వ్యతిరేకతను నిరూపిస్తున్నదని ఆయనపేర్కొన్నారు.

ఉభయ కమ్యూనిస్టు పక్షాలమధ్య కొన్ని అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ, ఉభయ పక్షాలు దగ్గర అవుతూ, అవగాహనను పెంపొందించుకొంటున్నాయనీ, ఇతర పక్షాలు కూడా సన్నిహితత్వం అయ్యేందుకు కృషి చేస్తున్నాయని ఆయన అన్నారు.

అస్సాం వ్యవహారాన్ని పరిష్కరించడంలో పాలకపక్ష వైఫల్యాన్ని కొన్ని విదేశీశక్తులు తమకు అనుకూలంగా వాడుకుంటున్నాయని సాధ్యమైనంత త్వరగా అందరికీ ఆమోదకరమైన పరిష్కారాన్ని కనుగొనవలసి ఉన్నదని ఆయన అన్నారు.

ఇందులకు మంత్రివర్గాన్ని కూడా కేంద్రంలోని పాలకపక్షం నిర్మించుకొనలేకపోయిందని, ఇది శోచనీయమని ఆయన పేర్కొన్నారు.

శ్రీ డాంగేకు పార్టీకి మధ్య ఏమి జరిగిందన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, ఏమీ కాలేదని, ఆయన పరిపూర్ణ సభ్యత్వంగల సభ్యుడని శ్రీ గుప్త అన్నారు.

శ్రీ ఎ. కె. ఆర్. బి. కోసేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ కె. రామచంద్రమూర్తి స్వాగతం పలికారు. శ్రీ సి. రామచారి శ్రీ గుప్తను పరిచయం చేశారు.

ఎలెక్ట్రానిక్, విద్యుత్ రంగాల మధ్య అవగాహన లోపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 27:

ఎలక్ట్రానిక్, ఎలక్ట్రిసిటీ రంగాల మధ్య సరైన అవగాహనలేదని రాష్ట్ర విద్యుత్మండలి అధ్యక్షులు శ్రీ నార్ల తాతారావు పేర్కొన్నారు.

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఇ. సి. ఐ. ఎల్.) వారు తయారుచేసిన "ప్రోగ్రామబుల్ లాజిక్ కంట్రోలర్స్"పై ఆదివారం ఇక్కడ జరిగిన ఒక సదస్సులో ప్రసంగిస్తూ శ్రీ తాతారావు ఎలక్ట్రానిక్, విద్యుత్‌రంగాల మధ్య సరైన అవగాహన లేకుండా ఉందని, అందుచేత ఎలక్ట్రానిక్ రంగంలో అభివృద్ధిని సాధించినప్పటికీ, వాటి ఉపయోగాలను విద్యుత్‌రంగంలో ఉపయోగించలేకపోయామని అన్నారు.

మానవుడు చంద్రమండలానికి వెళ్ళడం, భూమినుండి చంద్రమండలంలోకి సంకేతాలను పంపడం జరుగుతోందనీ, ఎలక్ట్రానిక్ రంగంలో ఇంత అభివృద్ధి సాధించినా, పరిశ్రమలలో ఎలక్ట్రానిక్ పరికరాలు ఎక్కువగా ఉపయోగించలేక పోతున్నామని ఆయన అన్నారు.

విజయవాడ థర్మల్ విద్యుత్ కేంద్రంలో 210 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక యూనిట్ పని ప్రారంభించిన కొద్ది రోజులోనే మానవలోపం కారణంగా ఆగిపోయిందనీ, ఇటువంటి ఎలక్ట్రానిక్ కంట్రోలర్ ఉండిఉంటే ఆ పొరపాటు జరిగిఉండకపోయేదని ఆయన అభిప్రాయ పడ్డారు.

ఏదైనా ఒక కొత్త యంత్రాన్ని సప్లై చేసినప్పుడు, యంత్రం పొందిన వారు ఎదుర్కొనే ఇబ్బందులను, వారి అనుభవాలను ఆ యంత్రం సప్లై చేసిన వారు గ్రహించి, వాటి లోపాలను సరిదిద్దాలని ఆయన సూచించారు.

థర్మల్ విద్యుత్కేంద్రాలు, సిమెంటు, పెట్రో కెమికల్ కర్మాగారాలు, ఎరువుల కర్మాగారాలు, ఉక్కు పరిశ్రమలలో ప్రోగ్రామబుల్ లాజిక్ కంట్రోలర్లను ఉపయోగించవచ్చు. ఇంతవరకు "ఎలక్ట్రో మెకానికల్ రిలేస్" ఉపయోగిస్తున్నారు. పై కర్మాగారాలలో పనులు క్రమబద్ధంగా జరగడానికి ఈ పరికరం ఉపయోగపడుతుంది.

ఇ. సి. ఐ. ఎల్. అధ్యక్షులు శ్రీ ఎ. కృష్ణస్వామి వేదికపై ఆసీనులయ్యారు.

మొదట్లో ఇ. సి. ఐ. ఎల్. మార్కెటింగ్ విభాగపు అధికారి శ్రీ సి. ఎస్. శ్రీనివాసన్ అతిథులకు స్వాగతం చెప్పారు.

సమావేశం అనంతరం ఇ. సి. ఐ. ఎల్ అధ్యక్షుడు శ్రీ కృష్ణస్వామి, ఆ సంస్థ అధికారులు శ్రీయుతులు శ్రీనివాసన్, ఎ. వి. రాజబహదూర్ స్వదేశీ పరికరాలతో తమ సంస్థ తయారుచేసిన ప్రోగ్రామబుల్ లాజిక్ కంట్రోలర్ గూర్చి పత్రికల వారికి వివరించారు.

ఇటువంటి 130 పరికరాలను బొకారో ఉక్కు కర్మాగారం విస్తరణ కార్యక్రమానికై సంపుతున్నామనీ, 9 నెలల్లో వీటిని సప్లై చేస్తామని వారు చెప్పారు.

ప్రస్తుతం సాలీనా తమ సంస్థ రు. 3 స్నా. కోట్ల వ్యాపారం సాగిస్తోందనీ, మరో ఏడాదిలో ఇది రెట్టింపు కాగలదని వారు తెలిపారు.

ఆధునిక విద్యుత్ రైళ్ళే ఇంజన్లను సప్లై అయ్యే విద్యుత్‌ను, స్పీడును కంట్రోలు చేసేందుకు తమ సంస్థ, రైల్వేస్ కంట్రోలర్లను తయారు చేసిందని, వీటిని మరో తొమ్మిది పెట్టెలను సప్లై చేయవలసిందిగా ఆర్డరు వచ్చిందని, ఇంకా పెద్ద పెట్టెలను సప్లై చేసేందుకు మరిన్ని ఆర్డర్లు లాగలనని ఆశిస్తున్నామని పై అధికారులు చెప్పారు.

కర్నూలు పట్టణంలో రాజయోగ శిబిరాన్ని ప్రారంభించి, జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. రామలింగయ్య 'జ్యోతి'ని వెలిగిస్తున్నప్పటి చిత్రం.

పొగాకు బోర్డు రద్దు ఆలోచనకు పతిఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 27:

పొగాకు బోర్డు రద్దు ప్రతిపాదనను పొగాకుపకు సంబంధించిన అన్ని వర్గాలు ప్రతిఘటించాయి. ఇందుకు సంబంధించిన పూర్వాపరాలు ఇవి:

ఇటీవల మద్రాసులో జరిగిన భారత పొగాకు అభివృద్ధి మండలి సమావేశంలో పొగాకు వాణిజ్యరంగంలో పొగాకు బోర్డు, భారత వాణిజ్యసంస్థ విఫలమైనందున పొగాకుబోర్డు పుండీ ప్రయోజనం లేకపోయినందున పొగాకు బోర్డు ను రద్దు చేయడం గురించి ఆలోచించ దగునని వివర్యులపూచన ప్రాయంగావచ్చింది. 1972—73 లో 945 లక్షల కేజీల దొర పొగాకును భారత్ ఎగుమతిచేయ్యగా 1979—80 లో 648 లక్షల కే.జి.లు మాత్రమే చెయ్యగలిగిందని, 1978, 1979 సంవత్సరాల పొగాకుపంట తాలూకు 142 లక్షల కే.జి. ల పొగాకును భారత వాణిజ్యసంస్థ [ఎస్.టి.సి.] విక్రయించలేకపోవడంవల్ల గిడ్డంగులలో ఆ కోటా పెరిగి పోతున్నదని ఆలోచనలు చెయ్యబడ్డాయి కూడా.

ఈ పరిస్థితుల్లో ఒక్కడి పొగాకు బోర్డు నిర్వహణ వాలుగు సంవత్సరాలు మాత్రమే అయిందని, అంత స్వల్ప కాలంలో మార్పులు చేయడం సాధ్యం కాదని తెలపబడింది. అంత తక్కువ వ్యవధిలో రైతులకు విక్రయ సౌకర్యం లభించడానికి వేచిచూడ్డతిని అమలు పరుచడం జరిగిందని, ఇరోపా ఆర్థిక సమితి రాష్ట్రాల [ఐ.ఇ.సి.] పని కేంద్ర ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి, తదాది విధానాలపై వృద్ధికి తీవ్ర కృషి నిర్వహించబడుతున్నదనీ, అంటే చట్టపరమైన అధికారాలు లేనందువల్ల బోర్డు కొన్ని తీవ్ర చర్యలు తీసుకొనలేకుండా వున్నదని అన్నారు. పొగాకుపకు చట్టబద్ధమైన కనీస ధరలు నిర్ణయించి అమలుపరచడం, ధరలు పడిపోయి, సదు రంగంలో ప్రవేశించి కనీస ధరలకు కొనుగోలు చెయ్యడం లేదా ఇరత ప్రభుత్వ సంస్థల ద్వారా కొనుగోలు చేయించడం, అటు రైతులకు, ఇటు వ్యాపారులకు సమన్యయం తెచ్చి జాతీయ ప్రయోజనాలకు అనుగుణమైన వ్యాపార విధానం రూపొందించడంతో అధికారాలు బోర్డుకు లభించినా నాడే పరిస్థితులు చక్కపడగలవని, అంతవరకు బోర్డు కేంద్రం చెప్పు చేతల్లో వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణాయక సంఘం చిత్తం వచ్చినట్లు చేసే నిర్ణయాలకు తలవంచి పనిచేసే అస్వతంత్ర క్రియా రహిత సంస్థగానే వుండిపోవలసి వస్తుందన్నారు.

ప్రస్తుతంవున్న ఇటువంటి వూబినుంచి బైటపడి, రైతులను దోపిడీనుంచి కాపాడడానికి యావచ్ఛక్తిని వినియోగించి బోర్డు కృషి చేస్తున్నదన్నారు.

పోతే చైనా, రష్యావంటి దేశాలవారు ప్రభుత్వేట్ వ్యాపారస్తులనుంచి పొగాకు కొనుగోలు చేస్తున్నందువల్ల 1978, 1979 లో రైతులను కాపాడడానికి హెచ్చుగా కొనుగోలు చేసినందువల ఎస్.టి.సి. వద్ద పొగాకు నిల్వలు హెచ్చుగా వున్నట్లు కూడా అధికారవర్గాలు తెలిపాయి. పోతే రైతులు, వ్యాపార వర్గాలవారు పొగాకు బోర్డు వుంటేనే తమ కోర్కెల నివేదనకు సాధనం అంటూ ఉంటుందని, అయితే బోర్డుకు చట్టపరమైన అధికారాలు తగినన్ని యిచ్చి బోర్డును శక్తివంతం చెయ్యాలని వక్కాణించారు.

ఓ యంటర్ సిమెంట్ కార్మికుల సమావేశం

పెంచర్యాల, అక్టోబరు 27:

దేవపూర్‌లోని కోరియంటల్ సిమెంట్ కార్మికుల సర్వసభ్య సమావేశం కార్మిక సంఘాల అధ్యక్షుడు శ్రీ ఎ. రమురావులు అధ్యక్షతన జరిగింది.

హోటల్ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కార్మికమంత్రి శ్రీ జి. వెంకటస్వామి, ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య గైకొన్న చర్యపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

కారణం లేకుండా అనేకమంది కార్మికులను తొలగించే విధానానికి ఒక అర్థవంతమైన ప్రవేశపెట్టి తద్వారా సింగరేణి కాలరీస్ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. వోరియంటల్ సిమెంట్ కార్మికుల కోర్కెలను గురించి శ్రీ డి. కుకరాజు తెలియజేశారు.



ముళ్ళపూడి వెంకటరమణ వికటలలో
శ్రీరమణ నవలీకరించిన వెండితెర నవల వెలువడింది.
10-11-80 లోగా మాకు చేరే ఆర్డర్లకు
శ్రీ జె.వి. సోమయాజులు సంతకం చేసిన
కాపీలు పంపబడతాయి
వెల రు. 3-50 (పోస్టేజి అదనం)
నవోదయ పబ్లిషర్స్
విజయవాడ-520 002







Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones: 36992, 33867.